14 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 107 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



### కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వల్లే
## ప్రజల అవస్థలు

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**
పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం రెండేళ్లుగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాల పాపాల వల్లే ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే



### మధ్యతరగతి ప్రజల
## సొంతింటి కల

సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి

- సుప్రీం ధర్మాసనం సూచన

### యూపిపిఎస్సీ తరహాలో
## జాబ్ క్యాలెంటర్

- బిజెపి అధ్యక్షుడు రామ్ డిమాండ్

**హైదరాబాద్,సెప్టెంబరు13 ( వెలుతురు):**
యుపిఎస్‌సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని



### బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై
## ఎందుకు మాట్లాడాలి

- కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పిసిసి చీఫ్

**హైదరాబాద్,సెప్టెంబర్13( వెలుతురు):**



ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్‌కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ



### ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా
## విధులు నిర్వహించాలి

- అవసరమైతే వారికి ఆయుధాలు కూడా ఇస్తాం
- అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి

**హైదరాబాద్,సెప్టెంబరు13 ( వెలుతురు):**
ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్,




### దేశానికి మణిహారం
# మణిపూర్

రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

*మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపూర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపూర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపూర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపూర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపూర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపూర్ లో మోడీ పర్యటించారు. మణిపూర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపూర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపూర్ బహిరంగ సభలో మాట్లాడారు.*

జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

**ఇంఫాల్,సెప్టెంబరు13 ( వెలుతురు):**
రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని



### కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా
# సాధించాల్సిందే

తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే

కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి

న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబరు13 ( వెలుతురు):**
కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని

### కాంగ్రెస్ నేత
## జగ్గారెడ్డి ఔదార్యం

- అంధ బాలుడి కుటుంబానికి అండ
- ఏడున్నర లక్షల చెక్కు అందచేత

**సంగారెడ్డి,సెప్టెంబరు13 ( వెలుతురు):**
సామాజిక సేవా కార్యక్రమాల్లోనే కాదు.. ఉదారతలో సైతం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ముందుంటారు.





### గ్రూప్ -1 అవకతవకలపై
## సిట్టింగ్ జడ్జితో విచారణ

- అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు

2లక్షల ఉద్యోగాల హామిని విస్మరించిన రేవంత్

### సుపరిపాలన వేళ
## వైషమ్యాల కుట్రలు

- జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి
- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు



**అమరావతి, సెప్టెంబర్13 ( వెలుతురు):**
రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా

### రాజకీయ ముసుగులో
## నేరాలను ఉపేక్షించకండి

- కొత్త తరహా నేరాలను సాంకేతికతతో అరికట్టండి
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు
- జిల్లాల ఎసపీలతో సిఎం చంద్రబాబు

**అమరావతి,సెప్టెంబరు13 (వెలుతురు):**
రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్ధేశర చేశారు.





## వచ్చే జూన్‌లో ఎగరనున్న విమానాలు

- తుదిదశకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు
- పనులను పరిశీలించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం,సెప్టెంబరు13 ( వెలుతురు):**
భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇప్పటికే శరవవేగంగా పనులు పూర్తవుతున్నాయని అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన

(మొదటి పేజీ తరువాయి..)

## మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

**న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (ఆర్ఎన్ఎ):**

పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు-చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి


విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే..బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదని అన్నారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, కెటిఆర్, నరేంద్ర మోడిని కలిశారని తెలియజేశారు. వాళ్లు బిజెపిలో చేరినట్లు- తాము కూడా నోటీసులు పంపిస్తామని, సిఎంగా రేవంత్ రెడ్డిని అందరూ కలుస్తారని మహేష్ పేర్కొన్నారు. ఫిరాయింపులపై రాహుల్ స్పందించాలని కెటిఆర్ అంటున్నారని చెప్పారు. రాహుల్ పై మాట్లాడే అర్హత కెటిఆర్ కు ఉందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ తప్పించుకోవడానికే.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిఆర్ఎస్ దూరంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీ-మ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎ-కై-÷-సజ్‌శాఖ పట్టు-కున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్‌ను పట్టు-కున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు- సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్‌ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటు-చేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టు-బడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు- అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టు-కున్నామని వివరించారు. ప్రభుత్వ పరువు పెంచే విధంగానే వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను సహించబోమని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పు చేసినా వదిలేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## నేపాల్ ప్రధాని సుశీల కర్కికి మోడీ అభినందనలు

**ఇంఫాల్,సెప్టెంబరు13 ( వెలుతురు):**



నేపాల్ తొలి మహిళా ప్రధానమంత్రిగా నియమితులైన సుశీల కర్కి కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆమె నియామకం మహిళా సాధికారతకు ఒక ఉజ్వల ఉదాహరణ అని అన్నారు. నేపాల్ భారత్‌కు సన్నిహిత దేశమని, 140 కోట్ల భారత ప్రజానీకం తరపున ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నానని మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో మాట్లాడుతూ ప్రధాని అన్నారు.

# దేశానికి మణిహారం మణిపూర్

ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపూర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపూర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపూర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపూర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపూర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపూర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పూర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించకుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరేన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

### దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

### జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపూర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పూర్ చేరుకుంటారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం - మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకీ 512 టీ-ఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు- నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు- పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు.

ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు- మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరఫున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు-, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశర చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

# రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి

కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలమని సీఎం అన్నారు. అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు- ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో ÷-ధైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను.' అని సీఎం చంద్రబాబు అన్నారు. నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా -ల్గ÷కె-మోర్ మైన్లు ఉంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి.' అని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు- అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటు-ంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి.

అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి వివరించారు. నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరు కూడా మారాలి. -టె-క్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో -టె-క్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీ-వీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళు.. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను -టె-క్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎంత నష్టం జరిగిదో... ఎన్ని గొడవలు జరిగేవో ఆలోచించండి. ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘీక శక్తులు భయపడేలా పని చేయండి. సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి. మహిళల వ్యక్తిత్వ హననం చేసే వాళ్లను ఉపేక్షించకండి. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ -కై-ం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్ గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... క్రిమినల్స్ కు భయం ఉండాలి. తప్పు చేస్తే దొరుకుతాం అనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి. ప్రజా ప్రతినిధులతో సామరస్యంగా, సమన్వయంతో పని చేయండి. తప్పు చేస్తే మాత్రం ఏ పార్టీ వాళ్లను అయినా శిక్షించండి. ఈ విషయంలో రాజీలేదు. మా ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పేదానిలో మంచి ఉంటే పాటించండి. తప్పు ఉంటే చేయమని చెప్పను. మా పార్టీ వాళ్లు చెప్పరు. ఇది కూటమి విధానం అని సీఎం అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది రియాక్ట్ రీచ్, రెస్పాండ్, రిజల్ట్ అనే విధానంలో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**
ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇటీవల ఆదిలాబాద్ నియోజకవర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయడంలో కృషిచేసిన ఎమ్మెల్యే ను వివిధ గ్రామాల కు చెందిన ప్రజలు కలిసి సన్మానిస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం జైనథ్ మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి శాలువతో సత్కరించారు.

# నగరంలో పలుచోట్ల వర్షం

**హైదరాబాద్,సెప్టెంబరు13 ( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరింది. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైం కావడంతో వాహనదారుల ఇక్కట్లు- పడుతున్నారు. రాగల రెండు గంటల్లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ హెచ్చరించింది. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, రసూల్‌పుర, సోమాజిగూడ, మల్కాజ్‌గిరి, కంటోన్మెంట్, తిరుమలగిరి, అల్వాల్‌లో వర్షం కురుస్తోంది. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలంటూ.. జీహెచ్‌ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. కాగా, జీహెచ్‌ఎంసీ, హైడ్రా మాన్సూన్ బృందాలు సహాయక చర్యలకు సిద్ధం అవుతున్నాయి. నగరంలో ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇద్దరూ తెలంగాణ యువతను మోసం చేశారు.

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు మూతపడుతున్నాయి.
- విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారు, సిబ్బంది జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు, సంస్థలు కూలిపోతున్నాయి ఇది పాలన వైఫల్యం.
- కాంగ్రెస్ కారణాలు చెబుతూ తప్పించుకుంటోంది. బీఆర్ఎస్ వైఫల్యాల ముద్ర మాత్రమే వదిలింది.
- గ్రూప్-1 పరీక్షలు ఎవ్వరూ జరపలేకపోయారు, బకాయిలను ఎవ్వరూ తీర్చలేకపోయారు.
- పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు ఉన్నది విద్యార్థుల పరిస్థితి. వరుస ప్రభుత్వాలు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలకు అడ్డంకులు సృష్టిస్తున్నాయి.
- మేము డిమాండ్ చేస్తున్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలి.
- తెలంగాణ భవిష్యత్తుకు రాజకీయాలు కాదు న్యాయం కావాలి.
- బండి సంజయ్ కుమార్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:




# యాదగిరిగుట్టలో భక్తులకు హైటెక్ - డిజిటల్ సేవలు

- టెక్నాలజీ సహకారం అందించిన కెనరా బ్యాంకు యాజమాన్యం
- భక్తులకు భగవంతుడిని మరింత చేరువ చేస్తున్న దేవాదాయ శాఖ



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్టకు విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే క్రమంలో ఈ రోజు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆరు కొత్త కియోస్క్ యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. సుమారు పది లక్షలు విలువతో యంత్రాలను భక్తుల సౌకర్యార్థం కెనరా బ్యాంక్ తమ సేవా కార్యక్రమంలో భాగంగా విరాళంగా అందించింది. ఈ కియోస్క్ యంత్రాలను భక్తులకు మరింత అనుకూలంగా ఉండే విధంగా ఆలయ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేశారు టెంపుల్ సిబ్బంది. అయితే, ఒక్కో యూనిట్ ఒక్కో విభాగంలో సహకారం అందించనున్నాయి.
మూడు యూనిట్లు – ప్రసాదం విభాగంలో
ఒక యూనిట్ – చౌల్ట్రీస్ లో
ఒక యూనిట్ – డోనార్ సెల్ వద్ద
ఒక యూనిట్ – వ్రత మండపంలో
ఈ స్వీయ సేవా కియోస్క్ యంత్రాల యందు భక్తులు తమ అవసరమగు టికెట్లను క్యాష్లెస్ అనగా డిజిటల్ పేమెంట్ ద్వారా పొందవచ్చు. ఈ స్వీయ సేవా కియోస్క్ యంత్రాల ద్వారా భక్తులు సులభంగా దర్శన టిక్కెట్లు, సేవలు, ప్రసాదాలు, వ్రతాలు మరియు ఇతర అనేక సేవలను పొందవచ్చు. దీని ద్వారా భక్తులు పెద్ద క్యూలలో నిలబడకుండా, సమయాలపై స్పష్టమైన సమాచారంతో, కౌంటర్ల వద్ద ఆలస్యం లేకుండా వెంటనే బుకింగ్ చేసుకోనుటకు, వేగవంతంగా, సులభంగా, పారదర్శకంగా ఉంటుంది. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటరావు మాట్లాడుతూ కియోస్క్ యంత్రాల ప్రవేశపెట్టడం ద్వారా ఆలయ సేవల్లో ఆధునికీకరణ దిశగా ఒక కీలకమైన ముందడుగు వేసిందని అన్నారు. ఇవి భక్తుల అమూల్యమైన సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించడంలో సహకరిస్తాయనీ, దీంతో భక్తులకు మరింత ఆనందదాయకం, పారదర్శకతతో కూడిన, ఇబ్బందులేని ఆధ్యాత్మిక అనుభవం కలుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యాల అభివృద్ధి కోసం చేసిన ఈ



గొప్ప సహకారానికి కెనరా బ్యాంక్ కు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ, కమిషనర్ (అదనపు బాధ్యతలు) శైలజా రామయ్యర్, ఆలయ ఈవో వెంకటరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అంపశయ్య నవీన్, అంతడుపల రమాదేవి లకు పొన్నం సత్తయ్య జీవన సాపల్య పురస్కారం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**
మంత్రి పొన్నం ప్రభాకర్ గారి తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఏటా రచయితలకు, కళాకారులకు అందించే పొన్నం సత్తయ్య జీవితసాపల్య పురస్కారాలకు ఈ ఏడాది సాహిత్యం విభాగంలో ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్, కళారంగంలో అంతడుపల రమాదేవి లకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు లు రవీంద్ర భారతిలో అట్టహాసంగా అవార్డులను ప్రధానం చేశారు. అవార్డుల ప్రదానోత్సవం లో పొన్నం అశోక్ గౌడ్ స్వాగతం తెలపగా ,పొన్నం రవిచంద్ర వందనం సమర్పించారు.

### జీవన సాఫల్య పురస్కారం 2025

ఎంపిక కమిటీ కన్వీనర్ డా.పొన్నం రవిచంద్ర సారధ్యంలో జ్యూరీ కమిటీలో సీనియర్ పాత్రికేయులు కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ ,సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ , రచయిత్రి అయినంపూడి శ్రీ లక్ష్మీ సభ్యులుగా ఉన్న కమిటీ ఈ వార్డులను ఎంపిక చేసింది. గత మూడు సంవత్సరాలు ఈ అవార్డులను సాహిత్య విభాగంలో నాళేశ్వరం శంకరం, నలిమెలా భాస్కర్, చంద్రబోస్ లు అందుకోగా కళాకారుల విభాగంలో ఒగ్గు ధర్మయ్య, కామ్రేడ్ విమలక్క, బలగం ఫేమ్ కొమురమ్మ అందుకున్నారు. ఈ సంవత్సరం అంపశయ్య నవీన్,అంతడుపుల రమాదేవి లకు ప్రధానం చేశారు.

### అంపశయ్య నవీన్






నవీన్ రచనలు నిజాయితీ, సామాజిక చైతన్యం ,వ్యక్తిగత మానసిక స్థితులకు ప్రతిబింబంగా నిలుస్తాయి. వీరి రచనలు ఎక్కువగా వస్తూ ఆధారిత , విప్లవాత్మక మనో వైజ్ఞానిక కోణంలో ఉంటాయి. తెలుగు నవలా జానర్ లో సైకలాజికల్ రియలిజం తీసుకొచ్చిన రచయితల్లో అగ్రగణ్యుడు.

### అంతడుపుల రమాదేవి

రమాదేవి తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాటలు ,తెలంగాణ అస్తిత్వ గానాలతో తనదైన స్వరాలతో దశాబ్దల కాలం నుండి ఎన్నో భక్తిగీతాలు తెలంగాణ జానపద పాటల తో ఉత్తేజపరుస్తున్న కళాకారిణి ప్రజా గాయని అంతడుపుల రమాదేవి.



పొన్నం సత్తయ్య 15వ వర్ధంతి సందర్భంగా రవీంద్రభారతిలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం అందించారు. అవార్డు గ్రహీతలకు రూ.51 వేల నగదుతో పాటు మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందించారు.



కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తాము వ్యవసాయ కుటుంబం నుండి వచ్చామని కరీంనగర్ అవార్డు గ్రహీత అయిన అంపశయ్య నవీన్ ఇంట్లో తానే స్వయంగా పాలు పోసేవాడినని గుర్తు చేసుకున్నారు. గత సంవత్సరం బలగం కొమురవ్వ కి అవార్డు ఇవ్వడం జరిగిందని వారికి ఇచ్చిన హామీ ప్రకారం ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు.
పొన్నం సత్తయ్య 15 వ వర్ధంతి సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి నివాళులు అర్పించారు. పొన్నం సత్తయ్య గారి కుమారులు రైతు కుటుంబం నుండి వచ్చి తెలంగాణ ప్రాంతంలో నైపుణ్యం ఉన్న అనేక మందిని గుర్తించి వారికి పురస్కారం అందిస్తున్నారని అభినందించారు. పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం అందుకున్న అంపశయ్య నవీన్, రమాదేవి లకు శుభాకంక్షలు తెలిపారు. పొన్నం సత్తయ్య అనేక సంవత్సరాలుగా తనకు తెలుసని వారు కష్టపడి పనిచేసే తత్వమని పిల్లలను బాగా చదివించి ప్రయోజకులు చేశారని కొనియాడారు. పొన్నం ప్రభాకర్ స్టూడెంట్ లీడర్ గా రాజకీయాల్లోకి నేడు కీలక మంత్రిగా ఎదిగి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని ప్రధానమైన చారిత్రాత్మక కార్యక్రమంలో బిల్లు పెట్టారని ఇప్పుడు పొన్నం సత్తయ్య ఉంటే ఆనందపడేవారని పేర్కొన్నారు.
గతంలో తాను కరీంనగర్ ఇంచార్జి మంత్రిగా ఉన్నప్పుడు పొన్నం సత్తయ్య గారి ఇంటికి వెళ్లేదని ఎంతో ఆప్యాయత ఉండి సమాజం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తు చేసుకున్నారు. ఉపాధి కోసం బాంబే వెళ్లి మళ్ళీ భూమిని నమ్ముకొని కష్టాన్ని పిల్లలను ప్రయోజకులను చేసిన భూమి పుత్రుడు పొన్నం సత్తయ్య అని కొనియాడారు. పొన్నం ప్రభాకర్ తండ్రిని మించిన తనయుడని తెలంగాణ ఉద్యమం కోసం పోరాడారు.ఇపుడు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి పోరాడుతున్నారని అభినందించారు.
భూమి పుత్రుడు పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం కవులు కళాకారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజానికి దూరమైన ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను కాపాడుకోవాలని సూచించారు.పొన్నం సత్తయ్య ఎంతో



కాయ కష్టం చేసి భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసి పిల్లలను ప్రయోజకులను చేశారని పొన్నం ప్రభాకర్ చిన్న వయసులో రాజకీయాల్లోకి వచ్చి ఈరోజు మంత్రి అయ్యారని ,తెలంగాణ ఉద్యమ సమయంలో అధికార పార్టీ ఎంపీగా ఉండి అధిష్టానాన్ని ధిక్కరించి ఉద్యమాన్ని చేశారని .

**పోరాట యోధులుగా పొన్నం ప్రభాకర్ నిలిచారని అభినందించారు.**

కార్యక్రమంలో ఎంపీ సురేష్ షేట్కర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, CWC సభ్యులు గిడుగు రుద్రరాజు,కార్పొరేషన్ చైర్మన్ లు చల్ల నరసింహారెడ్డి , జేరిపాటి జైపాల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ ,జాజుల శ్రీనివాస్ గౌడ్ , బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి తదితరులు పాల్గొన్నారు.



# పహల్గాం దాడిని అప్పడే మర్చారా?

- పాక్‌తో మ్యాచ్ ఆడడంపై బాధితుల ఆందోళన

**న్యూఢిల్లీ,సెప్టెంబరు13 ( వెలుతురు):**
ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరుగనుంది. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని అంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. చివరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మ్యాచ్ ఆడుతామని బిసిసిఐ ప్రకటించింది. ఈ విషయాన్ని ఐసిసితో పాటు–, ఎసిసి కూడా అంగీకరించాయి. అయితే పహల్గాం దాడి బాధితురాలు ఐషాన్య ద్వివేది ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు క్రికెటర్లకు ఈ మ్యాచ్ ఆడటం ఇష్టం లేదని.. కానీ బిసిసిఐ వాళ్లపై ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యనించారు. అసలు మ్యాచ్‌కి బిసిసిఐ ఒప్పుకోకుండా ఉందడాల్సిందని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను బిసిసిఐ విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబసభ్యుల ఆవేదన అప్పుడే మర్చిపోయారా? అని స్పాన్సర్లు, క్రికెటర్లను ప్రశ్నించారు. ఈ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మళ్లీ ఆ దేశం ఉగ్రవాదులకు పోషించడానకే ఉపయోగిస్తుందని మండిపడ్డారు. మనపై దాడి మనమే వాళ్లను ప్రోత్సాహించినట్లు- అవుతుందని అన్నారు. దేశ ప్రజలంతా కలసి మ్యాచ్‌ను వీక్షించకుండా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

# వివాహేతెర సంబంధానికి అడ్డు ఉందని ముక్కు పచ్చలారని రెండు ఏళ్ల పాపను చిధుమేశారు

- భర్తను వదిలేసి ప్రియునితో కాపురం
- సాంకేతిక పరిజ్ఞానం తో కేసును చాకచక్యంగా చేధించిన పోలీసులు
- పోలీసులను అభినందించిన డీఎస్పీ నరేందర్ గౌడ్

**తూప్రాన్ వెలుతురు సెప్టెంబర్ 13:**
శివంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న బాలిక హత్య కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారని తూప్రాన్ పోలీస్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ శబాషపల్లి గ్రామానికి చెందిన కోట్ల రాజు తన కుమార్తె మమత (23) గురించి తేది మే 27వ తేదీన శివంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఐదేళ్ల క్రితం వడ్డేపల్లి గ్రామానికి చెందిన బంటు భాస్కర్‌తో మమత వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు చరణ్, కుమార్తె తనుశ్రీ (2 సంవత్సరాలు) ఉన్నారు. 15 రోజుల క్రితం మమత తన పిల్లలతో తల్లిదండ్రుల ఇంటికి వచ్చింది. మే 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటల సమయంలో చరణ్‌ను ఇంటి వద్ద



ఉంచి, కూతురు తనుశ్రీని తీసుకొని అత్తగారింటికి వెళ్తాను అని చెప్పి వెళ్లిపోయింది. ఆ తర్వాత మమతను, తనుశ్రీని ఎవ్వరూ చూడలేదు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్‌గా ఉండడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి కేసు నమోదు చేసి, సాంకేతిక ఆధారాలు సేకరించారు. దర్యాప్తులో మమత గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం కనపర్రు గ్రామంలో షేక్ ఫయాజ్‌తో కలిసి ఉంటోందని గుర్తించారు. వెంటనే తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మమత మరియు షేక్ ఫయాజ్‌లను పట్టుకొని విచారించారు. నిందితులు నేరం ఒప్పుకొని విచారణలో షేక్ ఫయాజ్‌తో మమతకు వివాహేతర సంబంధం ఉన్నట్టు తేలింది. ఇద్దరూ కలిసి జీవిస్తుండగా, చిన్నారి తనుశ్రీ రాత్రిపూట ఏడుస్తూ ఇబ్బందులకు గురిచేస్తుందని, ఆమె ఉండడం తమకు అడ్డుగా మారుతుందని భావించారు. దీంతో జూన్ 4వ తేదీన రాత్రి గుర్తుతెలియని బైక్‌పై శభాష్‌పల్లి గ్రామ శివారులోని కొత్తకుంట వద్దకు తీసుకెళ్లి, గొంతు పిసికి చంపివేసి కలువకట్టలో పాతిపెట్టినట్టు ఒప్పుకున్నారు. ఈ కేసు ఛేదనలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది మహేందర్, విష్ణువర్ధన్ రెడ్డి, గట్టేష్ మరియు ఐటీ కోర్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు. వారిని తూప్రాన్ డిఎస్పి అభినందించారు.

# సంపాదకీయం.. విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?



తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో గత పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరపున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

## తెలంగాణ ఆకాంక్షను చాటిన
# సకలజనుల సమ్మె

**- ఆనాటి ఘట్టానికి 14 ఏళ్లు పూర్తి...కెటిఆర్ ట్వీట్**



**హైదరాబాద్,సెప్టెంబర్13( వెలుతురు):**
తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ సమాజం ఒక్కటైందని చెప్పారు. సబ్బండ వర్గాలు ఏకమై 42 రోజులపాటు– శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేశారన్నారు. ఔర్ ఏక్ ధక్కా..తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలు నినదించారని గుర్తుచేశారు. సకల జనుల సమ్మెకు శనివారంతో 14 ఏండ్లు పూర్తయిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42 రోజుల పాటు– శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది. సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వాములయ్యి, ఔర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలు నినదించారు. నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కింది రాష్ట్రాలకే మిగులు జలాల హక్కు

**- విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు**

**గుంటూరు,సెప్టెంబర్13( వెలుతురు):**
మిగులు జలాలలను కింది రాష్ట్రాలు ఉపయోగించుకునే హక్కు ఉందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. గోదావరి మిగులు జలాలను ఉపయోగించుకునే హక్కు ముమ్మాటికీ ఎపికి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో కోస్తాంధ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన అన్నారు. గుంటూరు బాలానంద కేంద్రంలో ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో 'నదీ జలాల హక్కుల పరిరక్షణ, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ కేంద్రీకృతంగా అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేశారన్నారు. గత 40 ఏళ్లలో ఒక్క భారీ సాగునీటి ప్రాజెక్టు కూడా కోస్తాంధ్రకు రాలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం దశాబ్దాలుగా జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం అంతా రైతుల అవసరాల కోసమే జరగాలని చెప్పారు. మిగులు జలాలు వాడుకునే హక్కు చివరి రాష్ట్రం ఏపీకి ఉంది. ఒక బేసిన్‌నుంచి మరో బేసిన్‌కు నీరు తరలించుకోవచ్చు.ఈ విషయాలు బచావత్ ట్రైబ్యునల్ గతంలో స్పష్టం చేసింది. కానీ తెలంగాణ అనవసర రాద్ధాంతం చేసి మిగులు జలాలపై అసత్య ప్రచారం చేస్తోంది. దీన్ని సాకుగా చూపి తెలంగాణ అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. కింద సముద్రంలోకి పోతున్న జలాలపై పేచీ పెట్టడం సరికాదన్నారు. బనకచర్ల పేరుతో ఇటీవల చంద్రబాబునాయుడు కొత్త ప్రతిపాదన తేగా తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో ఇప్పుడు దీనిని బలంగా ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో ఈ ప్రతిపాదనలపై వివిధ వేదికల ద్వారా ప్రచారం చేయిస్తున్నట్లు అర్థం అవుతోంది.

# భారత్,చైనాలపై టారిఫ్‌ల విధించండి

**- జి-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి**

**- ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపడానికేనంటూ వెల్లడి**

**వాషింగ్టన్,సెప్టెంబర్13( వెలుతురు):**
రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు–, జి 7 దేశాలు అంగీకరించినట్లు– తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టు–బడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి.




ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యా (షశ)పై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనా లపై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు– తెలుస్తోంది. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలు కూడా సిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాల ముందుపెట్టడం గమనార్హం.

**(ఆధ్యాత్మిక చింతన )**

# పితృపక్షాల్లో తర్పణాలు వదలాలి

**తిరుపతి,సెప్టెంబర్13( వెలుతురు):**
పితృ దోషం ఉంటే ఏ పని చేసినా కలసి రాదు.. ఆరోగ్య సమస్యలు.. ఆర్థిక సమస్యలు.. అన్ని రకాలుగా ఇబ్బందులు వేధిస్తూ ఉంటాయి. పితృదోషం నివారణకు మహాలయ పక్షాల్లోకొన్ని పద్ధతులను పాటించాలని పండితులు చెబుతున్నారు. తించిన మనపూర్వీకులకు ఏటా తర్పణాలు వదలాల్సి ఉంటుంది. వారుచనిపోయినతిథి ఆధారంగా ఏటా తద్దినం లాంటిది పెట్టాలి. అలా చేయనిపక్షంలో పితృపక్షాల్లో అయినా తర్పణాలు వదలాలి. ప్రస్తుతం పితృ పక్షం.. మహాలయ పక్షాలు కొనసాగుతున్నాయి. పితృ దేవతలను అర్చించేందుకు.. వారి ఆశీస్సులు లను పొందేందుకు .. పితృ దేవతలు ఈ నెల 21 వ తేది వరకు అంటే బాధ్రపదమాసం అమావాస్య వరకు భూమిపై సంచరిస్తారని ఓ నమ్మిక. బాధ్రపదమాసం చివరి 15 రోజులు అంటే కృష్ణ పక్షంలో పితృదేవతలను సంతృప్తి పరచాలని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు అసంతృప్తితో ఉంటే వారి వారసులు అనేక ఇబ్బందులు పడతారని, ఆర్థిక సంక్షోభం.. ఆరోగ్య సమస్యలు కలుగుతాయని చెబుతున్నారు పండితులు. పూర్వీకులను సంతృప్తి చెందితే.. ఈతి భాధలు.. ఆర్థిక బాధల నుంచి.. ఆర్థిక బాధల నుంచి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఒక్కోసారి .. పూర్వీకులకు ఆబ్దికాలు నిర్వహించడం సాధ్యపడకపోవచ్చు. అలాంటి సమయంలో వారి ఆకలి తీరక వారసులకు శాపం పెడతారు. అలాంటి వారు పితృ పక్షాల్లో అంటే బాధ్రపద మాసం కృష్ణ పక్షంలో పూర్వీకులకు శ్రాద్ధం.. పిండ ప్రదానం.. తర్పణాలు వదలాలని పండితులు చెబుతున్నారు. అలాకాని పక్షంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటారు. ఎంత సంపాదించినా చేతిలో చిల్లిగవ్వ ఉండదు. ఎప్పుడూ ఏదో అనవసరమైన తప్పని ఖర్చులు వెంటాడుతుంటాయి. అప్పులు పెరగుతాయి. అంతే కాదు వివాహం విషయంలో చాలా సమస్యలు వెంటాడుతాయి. సంబంధాలు నిశ్చయమైనట్లే అయి ఆగిపోతాయి. ప్రతి విషయంలో ఉద్రిక్త పరిస్థితులు ఉంటాయి. కొంతమంది ఎప్పుడూ అనారోగ్యానికి గురవుతుంటారు. దీర్ఘకాలిక రోగాలు వేధిస్తుంటాయి. ఏ విషయంపై శ్రద్ధ పెట్టలేకపోతారు. ప్రతి పని విషయంలో కూడా ఆటంకాలు ఏర్పడుతాయి. ఇలాంటి సంకేతాలు జీవితంలో తరచూ సంభవిస్తుంటే.. అలాంటి వారికి పూర్వీకుల శాపం ఉందని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు మరణించిన తిథి రోజు కచ్చితంగా శ్రాద్ధ కర్మలు నిర్వహించాలి. పితృపక్షాలసమయంలో పెద్దలకు..ఆహారం.. నీరు..నువ్వులతో .. తర్పణాలు వదలాలి. పూర్వీకులను అర్చించాలి. బ్రాహ్మణులకు స్వయం పాకం .. దక్షిణ.. వస్త్రదానం చేయాలి. పేదలకు, పేదలకు ఆహారం, బట్టలు, ధాన్యాలు, డబ్బు.. దానం చేయాలి. ఇలా చేయడం వలన పూర్వీకుల ఆత్మ శాంతించి సౌఖ్యం లభిస్తుందని పురాణోక్తి.



## మనలోని భావాలకు భాష్యం చూపే కళ "ఫోటోగ్రఫీ"

**- ఏఆర్ క్యాప్చర్స్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**జగద్గిరిగుట్ట వెలుతురు సెప్టెంబర్ 13:**
శనివారం రోజున 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ నందు కె. అభిషేక్ రెడ్డి & జి.రాకేష్ ల అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఏ.ఆర్.క్యాప్చర్" స్టూడియో ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మనలోని భావాలకు భాష్యం చూపే కళ "ఫోటోగ్రఫీ" అని, యువకులు అభిషేక్ రెడ్డి, రాకేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ "ఏ.ఆర్. క్యాప్చర్స్" మరిన్ని శాఖలకు విస్తరిస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మాధవరం రోజాదేవి రంగారావు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మల్లేష్ గౌడ్, అజమ్, మెట్ల శ్రీను, శశిధర్, బండ మహేందర్, వెంకటేష్, యాదగిరి, అమర్నాథ్, లక్ష్మణ్ బక్క, బిఎస్ఆర్ నాని, సయ్యద్ సాజిద్, మనోజ్, విఘ్నేష్, ఖయ్యూమ్, మహిళల నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ప్రారంభం...

**- ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**కొంపల్లి వెలుతురు సెప్టెంబర్ 13:**
శనివారం రోజున కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని "హైందవ నిమంత్రణ్" లో ఏర్పాటుచేసిన "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఆలోచనలకు, సరికొత్త అవకాశాలకు వేదిక ఎగ్జిబిషన్ అని, ఇలాంటి ఎగ్జిబిషన్ ల ఏర్పాటు ద్వారా నూతన ఉత్పత్తులను ప్రదర్శించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తెల్లా కృష్ణవేణి వినోద్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య కు జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జీ. బ్రహ్మేంద్ర, తెల్ల హరికృష్ణ..



**కూకట్ పల్లి సెప్టెంబర్ 13 వెలుతురు:**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా విద్యానగర్ బీసీ భవన్ లోని వారి కార్యాలయంలో తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి ఆర్ కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లు, విద్యార్థులకు హాస్టల్లో సీట్లు, గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేస్తూ, బిసి సంక్షేమం కోసం ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజలకు చేరువై నిస్వార్థంతో బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన నాయకుడు, ఉద్యమ నేత అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి ఆర్ కృష్ణయ్య అని కొనియాడారు.

## ఇంటర్ బోర్డు భూముల ఆక్రమణ

**- ఆక్రమణలు కూల్చేసిన హైడ్రా**

**హైదరాబాద్,సెప్టెంబరు13 ( వెలుతురు):**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధి సర్వే నంబర్ 217లోని 12 ఎకరాల భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా (అధికారులు కూల్చివేశారు. 2011లో ఈ భూములను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్‌కు ప్రభుత్వం కేటాయించింది. వీటిని ఇటీవల ఓ నిర్మాణ సంస్థ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టింది. ఈక్రమంలో ఫిర్యాదు అందుకున్న హైడ్రా చర్యలు తీసుకుంది. శనివారం పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది.

## కేబుల్ ఆపరేటర్ల ధర్నాకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ సంఘీభావం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**
ఇంద్రా పార్క్‌లో ఇటీవల కేబుల్ ఆపరేటర్ల ఆందోళన నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పాల్గొని సంఘీభావం ప్రకటించారు. కొడుకు, భార్యలు, కుటుంబాల అనేక మంది జీవనోపాధులైన కేబుల్ ఆపరేటర్లపై జరుగుతున్న అన్యాయ చర్యలు తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ ఆపరేటర్లను పని పశువుల్లా చూసి వారి జీవనోపాధిని ధ్వంసం చేయడం ఆపండి. వారి కుటుంబాల సంక్షేమం కోసం తగిన పర్యాయాలు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఎలక్ట్రిక్ స్తంభాలపై కరెంట్ భద్రత, కనెక్షన్ సురక్షితంగా ఉందో లేదో తక్షణం సంబంధిత అధికారులు తనిఖీ చేయించాలి. ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగే పరిస్థితులను వెంటనే నివారించాలి. కేబుల్‌లు తీసివేయాలనుకుంటే పారదర్శకంగా, రాయితీగా ముందస్తు నోటీసులు ఇచ్చి, బాధితుల హక్కులను పరిరక్షించాలి. అకస్మాత్తుగా కేబుల్స్ కోసే విధానాన్ని ఆయా గుర్తింపు తప్పుగా,




రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమనట్టుగా నిలుచేశారు. పెద్ద కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు ప్రభుత్వానికి అధిక ప్రయోజనం ఉందనీ, దాంతో పేద మరియు మధ్యతరగతి ప్రజలపై అన్యాయ భారాలు పెట్టబడుతున్నాయని ఆయన తీవ్రంగా ఆరోపించారు.

**శ్రావణ్ గారి వ్యాఖ్యలు:**

"లక్షలాది పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఈ వ్యవసాయమయిన పనిపై ఆధారపడి ఉన్నారు. ఆపరేటర్ల జీవనాధారాన్ని క్షీణింపజేసే యత్నాలు ఆపకపోతే అది ప్రజల హక్కులపై నేరంగా ఉంటుంది. బీఆర్ఎస్ ఈ అన్యాయానికి వ్యతిరేకంగా, ఆపరేటర్ల హక్కుల రక్షణ కోసం చివరి రోజు వరకు పోరాటం చేస్తుంది. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు ప్రకటించాలి." దాసోజు శ్రవణ్ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక పాలసీ ప్రకటించి కేబుల్ ఆపరేటర్ల జీవనోపాధిని రక్షించవలెని పేద ప్రజల తరఫున డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రక్రియలలో పారదర్శకత, న్యాయపరమైన హక్కుల ప్రచారం తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వం నోటిఫికేషన్లు వెంటనేవిడుదల చెయ్యాలి

### బిఆర్ఎస్,పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు లాలగారి జంగయ్య

**మంచాల వెలుతురు సెప్టెంబర్13:**
మంచాల మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు లాలగారి జంగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ఎలాంటి నోటిఫికేషన్ వెయ్యలేదని జాబ్ క్యాలెండర్ విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఏద్దేవా చేశారు నిరుద్యోగులతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో వంద రోజుల్లో ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేసి తిరుతామని చెప్పి నేటికీ ఆరు గ్యారంటీలు ఎక్కడ పూర్తిస్థాయిలో ఎఒక్కగ్యారంటీలు అమలు కాలేదు అని గుర్తుచేశారు పైగా కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఇప్పడికి జాబ్



క్యాలెండర్ ఊసేలేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే దమ్ములేక ఉద్యమకారులపై అక్రమ కేసులు బనహిస్తూ బిఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేస్తూ కాలం గడుపుతుందని అన్నారు జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఇప్పడికి అమలు చేయకపోవడం నిరుద్యోగులతో ఈ ప్రభుత్వం చలగాటం ఆడుతుందని అన్నారు వెంటనే జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని అన్నారు లేనిపక్షంలో నిరుద్యోగులు తిరగబడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు నోటిఫికేషన్ లు వేసేయకుండ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది అన్నారు తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నోటిఫికేషన్ లు వేసి ఎగ్జామ్స్ కూడ నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు వీటికి నియమాక పత్రాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము నోటిఫికేషన్ లు ఇచ్చినట్టుగా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ పాలనకు నిదర్శనం అని అన్నారు ఇప్పడికైన జాబ్ క్యాలెండర్ ప్రకారం వెంటనే నోటిఫికేషన్లు వేయాలని కోరారు లేనిఏడల రానున్న కాలంలో నిరుద్యోగులు ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందని అన్నారు ఎన్నికల్లో మీరిచ్చిన హమిలు అమలు చేసేంత వరకు ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ పోరాడు తుందని నోటిఫికేషన్ లు వేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తేలేదని అన్నారు ఇప్పడికైనా జాబ్ క్యాలెండర్ ను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## బెల్ ఫిట్నెస్ స్టూడియో ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

**కూకట్ పల్లి సెప్టెంబర్ 13 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలోనీ గుడ్ విల్ హెూటల్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన బెల్ ఫిట్నెస్ స్టూడియోని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సీఐ నరసింహ లతో కలిసి పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ బెల్ ఫిట్నెస్ స్టూడియో ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రస్తుత సమాజంలో వ్యాయామం కేవలం శారీరక దారుఢ్యం కొరకే కాకుండా మనిషి ఆరోగ్యానికి ఎంతైనా అవసరం అన్నారు. ఇంత చక్కటి విశాలమైన ప్రదేశంలో ఇంపోర్టెడ్ ఎక్విప్మెంట్ తో చాలా చక్కగా ఫిట్నెస్ స్టూడియోను ఏర్పాటు చేశారని ప్రతి మనిషి కూడా ప్రతిరోజు ఒక గంట వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రమశిక్షణ



ఆరోగ్యం ఉన్న మనిషి సూపర్ సక్సెస్ అవుతాడు అనడంలో ఏలాంటి సందేహం లేదన్నారు. ఫిట్నెస్ స్టూడియో యజమాని ఆఫీజ్ పటేల్ మాట్లాడుతూ 3000 స్క్వేర్ ఫీట్లలో ఇంపోర్టెడ్ ఎక్విప్మెంట్తో ఫిట్నెస్ స్టూడియో ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ మా ఫిట్నెస్ స్టూడియోను సందర్శించ వలసిందిగా కోరుతూ ప్రారంభ ఆఫర్లు ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, కాలనీవాసులు, ఫిట్నెస్ స్టూడియో యాజమాన్య కుటుంబ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్యకు జన్మదిన వేడుకలు తెలిపిన వెంపటి శ్రీకాంత్



**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 13 :**
బీసీ సంక్షేమ సం ఘం జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు శనివారం విద్యానగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్ఎ స్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంపటి శ్రీకాంత్ ఆర్.కృష్ణయ్యను క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పట్టు శాలువాతో సన్మానించి పుష్పగు చ్ఛం అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థి నాయకులు లింగయ్య, లక్ష్మీనారా యణ, మహే ష్ తదితరులు పాల్గొన్నా రు.

## ఎల్.ఓ.సి పత్రాలు పంపిణీ చేసిన అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**బషీర్ బాగ్ వెలుతురు 13 సెప్టెంబర్:**
నిమ్స్ హాస్పిటల్‌లో వైద్య చికిత్స కోసం అవసరమైన 1,10,000 విలువైన ఎల్.ఓ.సి పత్రాలను లబ్ధిదారులైన శ్రీమతి పద్మావతి గారి కుటుంబ సభ్యులకు అంబర్పేట ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వ పథకాల ను అందుబాటులోకి తీసుకువస్తున్న ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన పద్మావతి వారి కుటుంబ సభ్యులు.

## రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

**- వర్గీకరణ ద్వారా మాలలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం**

**- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య**

**బషీర్ బాగ్ వెలుతురు 13 సెప్టెంబర్:**
ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. మాలలు, మాల ఉపకులాల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 2న మాలల రణభేరి పేరిట ఛలో హైదరాబాద్ కు చెన్నయ్య పిలుపునిచ్చారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లుతో కలసి రణభేరి పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కొత్తగా తీసుకొచ్చిన రోస్టర్ విధానం కారణంగా విద్య, ఉద్యోగాలలో మాలలు నష్టపోతున్నారని అన్నారు. అభివృద్ధి చెందిన మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు ఇచ్చి, మాలలకు కేవలం 5 శాతమే ఇచ్చారన్నారు. ఎంపిరికల్ డేటాను పరిగణలోకి తీసుకోకుండా, జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా వర్గీకరణ చేశారని ఆరోపించారు. ఈ రణభేరి సభకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, లక్షలాదిగా మాలలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కమ్మతోటి పౌల్, మధుబాబు, ఎ.కేశవులు,



సరళ, పి.కోటేశ్వరరావు, ఆనంద్ రావు, శ్రీకాంత్, జైకుమార్, లలిత, సుమలత, అనిల్, బాలకృష్ణ, సుధాకర్, మోహనకృష్ణ పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ మండలం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

**- అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీప్రభుత్వ పాలన**

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 13 వెలుతురు:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని అబ్దుల్లాపూర్ మెట్ కావాడిపల్లి చిన్న రావిరాల ఇనామ్ గూడా మజీద్ పూర్ గ్రామాల్లో సుమారు 88 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ



సిసిరోడ్, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈసందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసాం వంటగ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ ఇస్తున్నాం గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం పేద ప్రజల కోసం ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటున్నాం అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ దిశగా అభివృద్ధి లక్ష్యంగా పాలన కొనసాగిస్తుంది అని అన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంపూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకుల తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల వెంకటేష్ పై కాంగ్రెస్ నాయకులు అసత్యపు ప్రచారం సరికాదు

- ఆయనకు వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేక అబద్ధపు నిందలు, కుట్రలు అసత్యపు ప్రచారాలు
- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అల్లుడు కృష్ణ



**వెలుతురు, కల్వకుర్తి సెప్టెంబర్ 13 :** గత రెండు రోజుల క్రితం అమనగల్లు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఉప్పల వెంకటేష్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని కల్వకుర్తి మండల బిఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు అల్లు డు కృష్ణ అన్నారు. శనివారం కల్వ కుర్తిలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురించి ఉప్పల వెంకటేష్ ఎలాంటి సందర్భాలలో కానీ సమావేశంలో మాట్లాడలేదు అలాగే త్రిబుల్ఆర్ రోడ్డుకు వ్యతిరేకంగా రైతులతో ఎలాంటి సమావేశాలు కానీ నిర్వహించలేదు అని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా పేద ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రజల నుండి ఎంతో ఆదరణ పొందుతున్నారు. నియోజకవర్గంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక అబద్ధపు నిందలు వేసి కుట్రలు అసత్యపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాస్తవాలు తెలు సుకొని మాట్లాడాలని ఆయన హె చ్చరించారు.

## రాష్ట్ర "నారి శక్తి" సంస్థ లోగోని లాంచ్ చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కి చెందిన "నారి శక్తి" సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ జ్యోతి పండాల్ ఆధ్వర్యంలో హైదరబాద్ లోని బిసి పొలిటికల్ జె.ఏ సి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర "నారి శక్తి" సంస్థ లోగో ను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు జ్యోతి పండాల్ ను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ...మహిళలు సాధికారత సాధించినప్పుడే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జె.ఏ సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, జె.ఏ సి నాయకులు కొనదొడ్డి నర్సింహ్మా (జహీరాబాద్ ఇంచార్జ్), తీన్మార్ మల్లన్న టీం శ్రీకాంత్, జగన్నాథ్, నాయకులు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్, సింగారం రవీందర్, కొట్ల వాసుదేవ్, సుతారపు రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎంపీ కి వినతి

- సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ఎంపీ షెట్కార్ హామీ...



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**
గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం నాడు స్థానిక పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ను హోద్నూర్ గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు మీర్ జహీర్ మూర్తుజ మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలను విన్నవించారు. గతంలో కూడా పార్లమెంట్ సభ్యులుగా ఉండి హోద్నూర్ గ్రామ సమస్యలను పరిష్కరించారని, గ్రామంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి మరింత మందికి లబ్ది చేకూర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యావంతులు, యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ కి కోరగా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఈ విషయాన్ని వివారిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా హోద్నూర్ గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు మీర్ జహీరోద్దీన్ మూర్తుజ, జీషన్ పటేల్ శాలువకప్పి బొకేతో సత్కరించారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 13**
కోమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమల్ల సంపత్, భార్గవి దంపతుల కూతురు సంయుక్త జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని దీవించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .

# సొంత ఖర్చు తో పేదోళ్ల విద్య కు పెద్దపీఠ వేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

- ఓ వైపు రెసిడెన్షియల్ పాఠశాలల్లో కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పిస్తూ
- మరో వైపు ప్రభుత్వ బడుల్లో నూతన డెస్క్ బెంచీల ఏర్పాటు
- కొత్త బెంచీలపై కూర్చుని మురిసిపోతూ పాఠాలు వింటున్న విద్యార్థులు

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 13:**






మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు స్వయంగా తెలుసుకోవడానికి గ్రామాలలో మార్నింగ్ వాక్ కార్యక్రమం శ్రీకారం చుట్టారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామీణ సమస్యలే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పైన విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి తెలుసుకునేవారు...
నెలన్నర క్రితం మునుగోడు మండలం పలివెల గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి బెంచీలు సరిగా లేవని విద్యార్థులు రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు... త్వరలోనే కొత్త బెంచీలు ఏర్పాటు చేస్తానని ఆ నిమిషమే హామీ ఇచ్చారు..
విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం తన సొంత ఖర్చు ( 7 లక్షల రూపాయల వ్యయం ) తో పలివెల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు సరిపడా 110 బెంచీలను ప్రత్యేకంగా తయారు చేయించి పాఠశాలలకు ఇచ్చారు..
కార్పొరేట్ పాఠశాలలో ఏ విధమైన డెస్క్ బెంచీలు ఉంటాయో వాటికి ఏ మాత్రం తీసిపోకుండా నాణ్యతలో రాజీ పడకుండా ప్రతి తరగతి గదికి డెస్క్ బెంచీలు అందచేశారు..
గతంలో తమ పాఠ్యపుస్తకాలను ఎక్కడపడితే అక్కడ వేయాల్సి వచ్చేదని డెస్క్ బెంచీలు ఎమ్మెల్యే సార్ గారు ఇచ్చిన తర్వాత కూర్చున్న ప్లేస్ లోనే పాఠ్యపుస్తకాలను కూడా దాచుకునేలా బెంచిలు ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు మురిసిపోతున్నారు.. విద్యార్థిని విద్యార్థులు కొత్తగా ఏర్పాటు చేసిన డెస్క్ బెంచ్ లపై క్రమశిక్షణతో కూర్చొని శ్రద్ధతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వింటూ సంతోషపడుతున్నారు...
రాజగోపాల్ రెడ్డి తన సొంత ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న తీరును చూసి గ్రామస్తులు కృతజ్ఞతలు చెబుతున్నారు..

## కళా ఉత్సవ్ లో జిల్లా సెకండ్ ప్రైజ్






**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 13 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కళా ఉత్సవ్ 2025 కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలో నిర్వహించిన జిల్లాస్థాయి సాంస్కృతిక విభాగంలో థియేటర్ అండ్ ఆర్ట్ లో శంకరంపేట మహాత్మ జ్యోతిబాపూలే స్టూడెంట్స్ సెకండ్ ప్రైజ్ సాధించారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే శంకరంపేట బాయ్స్ స్కూల్ చిల్డ్రన్ రాష్ డ్రైవింగ్ పై వేసిన స్కిట్ ఆహుతులను అలరించింది. సందేశాత్మకంగా వేసిన స్కిట్ మెసేజ్లో ఈశ్వర్, దీవెన్ గ్రూప్ జిల్లా స్థాయిలో సెకండ్ ప్రైజ్ సాధించగా గైడ్ టీచర్ గా శ్రీనివాస్ వ్యవహరించారు. జిల్లాస్థాయిలో సెకండ్ ప్రైజ్ సాధించిన స్టూడెంట్స్ ను స్కూల్ ప్రిన్సిపల్ వి శ్రీను,టీచర్స్ బృందం శనివారం పిల్లలను ప్రత్యేకంగా అభినందించారు.

## జాతీయ పునర్నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి...!

- ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు...
- ముఖ్యఅతిథిగా బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మహంత్ సిద్ధేశ్వర నందగిరి మహారాజు...







**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మెదక్ విభాగ్ అభ్యాస వర్గ స్థానిక సిద్ధార్థ హైస్కూల్లో రెండు రోజులు జరుగుతుంది. శనివారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఏబీవిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ... అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949లో ప్రారంభమైనప్పటి నుండి అనేక రకాల ఉద్యమాలకు నాంది పలికిందని అన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులని జాతీయవాదం దేశభక్తి వైపు లక్షల మంది విద్యార్థులను జాతీయవాదులుగా తయారు చేస్తున్న సంస్థ ఏబీవీపీ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి అనేక రకాల కార్యక్రమాలతోని గిన్నిస్ రికార్డులకు ఎక్కిన ఎన్నో కార్యక్రమాలను నిర్వహించిందని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అనేక రకాల ఉద్యమాలు సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు పక్కా భవనాలు నిర్మించాలని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మహంత్ సిద్దేశ్వర నందగిరి మహారాజు పాల్గొని విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు దేశభక్తి వంటి అంశాలు నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ మెదక్ విభాగ్ కన్వీనర్ ఆకాష్, విభాగ్ సంఘటన కార్యదర్శి లక్ష్మణ్ జిల్లా ప్రముఖ్ మాధవరెడ్డి సంగారెడ్డి జిల్లా కన్వీనర్ రాజు, సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య అగ్రివిజన్ స్టేట్ కన్వీనర్ మానస,స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ ఉదయ్ సాగర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేష్,ప్రసాద్ ఏబీవీపి పూర్వ కార్యకర్తలు దత్తాత్రి, జగన్నాథ్ మహిపాల్ రెడ్డి విశ్వనాథ్ శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ ఆనంద్ ఈశ్వర్,నరేష్ సాయిలు, నవీన్ సంఘ వివిధ క్షేత్ర బాధ్యులు శ్రీనివాస్, తుక్కప్ప, ఆంజనేయులు, బస్వరాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట కోర్టులో లోక్ అదాలత్ ద్వారా 491 కేసులు పరిష్కారం.

- లోక్ అధాలత్ ను వినియోగించుకున్న కక్షిదారులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 13**
రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 491 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రత్న కుమారి లు కలిసి కోర్టు హాల్ లో నేషనల్ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 107, ప్రీ లిటికేషన్ కేసులు 32, భూ వివాద కేసులు 04, ఇతర పిట్టి కేసులు 348 పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నర్సాపూర్ తపస్ మండల నూతన కమిటీ ఏకగ్రీవం



**నర్సాపూర్ వెలుతురు సెప్టెంబర్ 13:**
తపస్ నర్సాపూర్ మండల అధ్యక్షులుగా సిపి.శివకుమార్ (ఎస్ జీటి, ఎంపీయుపిఎస్ తుజాల్ పూర్), ప్రధాన కార్యదర్శిగా కే రవికుమార్ (ఎస్ జి టి ఎంపీపీ ఎస్ నారాయణపూర్), కోశాధికారిగా సిహెచ్, కృష్ణ (జెడ్పిహెచ్ఎస్ రుస్తుంపేట,)ఉపాధ్యక్షులుగా బి. ప్రవీణ్ కుమార్ (జడ్.పి.హెచ్.ఎస్ రుస్తుంపేట), పి. శ్రీనివాస్ (ఎంపీపీఎస్ రుస్తుంపేట,) హర్ష వర్ధన్ రెడ్డి (ఎంపీ యుపిఎస్ అహ్మద్ నగర్) కార్యదర్శులుగా చెన్నారెడ్డి (ఎస్జీటీ ఎంపీపీఎస్ కాకజ్ మజ్దూర్,) టీ. కిష్టయ్య (ఎస్జీటీ ఎంపీపీఎస్ మంతూర్,) జి.రాజు (ఎస్జిటి ఎంపీపీ ఎస్ తిరుమలాపూర్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తపస్ నర్సాపూర్ డివిజన్ ఇన్చార్జి నాయిని నరేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్ నాయక్, కొండల్ తెలిపారు

## బూర్గుల చిరస్మరణీయ నేత

- వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకున్న సిఎం

**హైదరాబాద్,సెప్టెంబరు13 ( వెలుతురు):**
డాక్టర్. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చిరస్మరణీయుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బహు భాషావేత్తగా, స్వాతంత్య్ర సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా రాష్ట్రానికి అందించిన సేవలను ఆయన వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. రెవెన్యూ మంత్రిగా వినోబా భావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించి భూ–సంస్కరణలకు నాంది పలికారన్నారు. బూర్గుల గారి రాజకీయం, న్యాయ వ్యవస్థలపై అవగాహన, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో విశిష్టమైన సేవలందించారని ఆయనను గుర్తుచేసుకున్నారు.

## హైదరాబాద్ మెట్రోలో యువకుడి అసభ్యత

- వైరల్గా మారిన సోషల్ మీడియా వీడియో

**హైదరాబాద్,సెప్టెంబరు13 ( వెలుతురు):**
మెట్రోలో ఓ యువకుడు అసభ్యకరమైన పని చేసిన సంఘటన కలకలం రేపింది. రద్దీగా ఉన్న మెట్రో బోగీలోకి ఓ యువకుడు ఎక్కి ప్యాంట్ జిప్ తీసి ఓ యువతిని వెనుక నుంచి




తాకుతూ శునకానందం పొందాడు. పక్కనున్న ఓ ప్రయాణికుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇది ఎప్పుడు, ఏ స్టేషన్ లో జరిగిందో తెలియాల్సి ఉంది, అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పబ్లిక్ లో ఇలా చేయడం చాలా అవమానకరమని మండిపడుతున్నారు. ఇలాంటి సంఘటనలు విదేశాలలో మాత్రమే జరిగేవని, ఇప్పుడు భారత్ లో జరగడం మన సంప్రదాయలకు ముప్పు వాటిళ్లుతుందున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయకండి

**- పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయండి**

**- గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ నేత జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**



విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలనే ఈ ప్రభుత్వం చేయవద్దని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వము విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా కేవలం కాళేశ్వరం,మిషన్ భగీరథ పథకాలకే వేల కోట్లు ఖర్చు చేసి తెలంగాణ సొమ్ము అంత కాంట్రాక్టర్లకే దోచి పెట్టారని గుర్తు చేశారు. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో తాత్సారం చేస్తున్నాయని అంతేకాకుండా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుంటే కాలేజీ యాజమాన్యాలు కూడా బందు పాటిస్తామని చెబుతున్నాయని ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు.

## హిమాయత్ నగర్ డివిజన్లో సిసి రోడ్, రైన్ వాటర్ పైప్లైన్ అభివృద్ధి పనులు ప్రారంభించిన శాసనసభ్యులు దానం నాగేందర్, కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**- కోటీ పది లక్షలతో పనులు ప్రారంభం...**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**

హిమాయత్ నగర్ డివిజన్లో సిసి రోడ్ , రైన్ వాటర్ పైప్లైన్ అభివృద్ధి పనులును శనివారం రోజున ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ గారి , కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చేతుల మీదుగా సుమారు కోటి పది లక్షల బడ్జెట్ తో ప్రారంభించడం జరిగింది, రెడ్డి కాలనీ ఓల్డ్ ముంతాజ్ మంజిల్ లైన్ మైదాన్ గల్లి షేర్ గెట్ హిమాయత్ నగర్ లోని పలు ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల వలన తమకు చాలా సంతోషంగా ఉందని దానం నాగేందర్ ని శాలువాతో పూలమాలలతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు రెడ్డి కాలనీ స్థానికులు అరుణ్ కుమార్, వెంకటరమణ, శ్రీనివాస్, ఆదిరెడ్డి, కిషోర్, హిడెన్ గార్డెన్ స్థానికులు రామ్ నివాస్, కేల్రాటి, డాక్టర్ ఫరాస్ఫరిష్ట, డాక్టర్ ఆర్ ఎం సాబు, ప్రవీణ్ జెన్, కిరిటి భాయ్ జెన్, రంస భాయ్, రమేష్ సంకాల, మురళీధర్, షేర్ఇట్ మైదాన్ గల్లి నివాసులు అబ్దుల్లా ఆమోది, అఖిల్ భయజీర్, అలీ మొహమ్మద్, మెహదీ అలీ, కాళీధమోది, మన్సూర్ బిన్, మరియు హిమాయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ పాల్గొనడం జరిగింది.

## సూరారం గ్రామపంచాయతీ కార్మికుడు వాటర్ మెన్ కుషాంగుల యాదయ్య మృతి.

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 13**

మండలంలోని సూరారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుడు వాటర్ మెన్ కుషాంగుల యాదయ్య నిన్న ఆరోగ్యం మంచిగా లేక హాస్పటల్లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. రామన్నపేట మండల కమిటీ తరఫున గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె ఎల్లయ్య, నకరికంటి రాము ఆధ్వర్యంలో,నివాళులర్పించడం జరిగింది. గ్రామపంచాయతీ నుండి అంత్యక్రియల ఖర్చులు పదివేల రూపాయలు పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం మాట్లాడుతూ గ్రామపంచాయతీ,కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేక, అప్పుల బాధలు తట్టుకోలేక, హాస్పిటల్ చూపించుకోలేక చాలామంది కార్మికులు చాలా విధాలుగా మరణించడం జరుగుతుంది. అంత్యక్రియలు ఖర్చు కనీసం ఒక యాభై వేల రూపాయలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యంగా 10 లక్షల రూపాయలు గవర్నమెంట్ తరఫున ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి సూరారం గ్రామం వాటర్ మెన్ కుషాంగుల యాదయ్య కి గ్రామ ప్రజల నుండి ఆర్థిక సహాయం 1,09,811 రూపాయలు విరాళాలు ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ మండల కమిటీ తరఫున పంచాయతీ కార్యదర్శి సరూప రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ మంచాల రేణుక, గాదె సాయిలు, నకరికంటి పరశురాములు, సరిత, మచ్చ గిరి, మంద నరసింహ, దోమల యాదయ్య, కందుల నరసింహ, నకరికంటి కృష్ణ, గాదె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎత్తిపోతలకు గండికొడితే ఊరుకోం: నాగం

**మహబూబ్‌నగర్,సెప్టెంబరు13 ( వెలుతురు):**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గండి కొట్టి నల్లగొండ జిల్లాకు నీటిని తరలించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేసేందుకు పూనుకుంటే పార్టీలకతీతంగా ఉద్యమిస్తానని హెచ్చరించారు. అందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే విస్తీర్ణంలో పెద్దదిగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు అన్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటు-న్నదని నాగం జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. అలాంటి ప్రయత్నాలు మానుకోకుంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిని, ప్రభుత్వాన్ని నాగం జనార్దన్ రెడ్డి హెచ్చరించారు.

# జైలు సిబ్బంది క్రమశిక్షణ, క్రీడల్లో నైపుణ్యతతో దేశవ్యాప్త గుర్తింపు

**- తెలంగాణ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**

జైలు సిబ్బంది క్రమశిక్షణ, క్రీడల్లో నైపుణ్యతతో దేశవ్యాప్త గుర్తింపు లభించిందని తెలంగాణ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్ అన్నారు. హైదరాబాద్ లోని ఆర్ బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ లో జరిగిన 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ - 2025లో 21 బంగారు పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రం చాంపియన్‌గా నిలిచింది. పథకాలు సాధించిన క్రీడాకారులను శనివారం డాక్టర్ సౌమ్య మిశ్రా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ కరాటే మరియు క్రావ్ మాగా విభాగాల్లో 10 బంగారు పతకాలు సాధించడంతో వారిలో ఉన్న అసాధారణ నైపుణ్యం మరియు క్రమశిక్షణను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. కరాటేలో తెలంగాణ కటా మరియు కుమితి విభాగాలలో క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారని అన్నారు. వ్యక్తిగత కటా (పురుషులు) లో గంపల రత్నం డి.ఎస్.పి. చల్లపల్లి సెంట్రల్ జైలు బంగారు పతకం గెలుచుకున్నాడు. అలాగే టీం కటా లో కెప్టెన్ గా ధనావత్ మోహన్, హెడ్ వార్డర్, గంపల రత్నం, మరియు కాశీశ్వర బాబు, హెడ్ వార్డర్ సెంట్రల్ జైల్ హైదరాబాద్ , బంగారు పతకం సాధించారు. వ్యక్తిగత కుమితి విభాగంలో నేథి రాజేష్, వార్డర్, చర్లపల్లి సెంట్రల్ జైల్ (60 కిలోలకు తక్కువ), తరుణ్



పొట్టబతిని, వార్డర్, చల్లపల్లి సెంట్రల్ జైల్ (67-75 కిలోలు), కశీశ్వరబాబు (75-84 కిలోలు), మరియు మామిడి పరాశరన్, వార్డర్, జిల్లా జైల్, నల్గొండ (84 కిలోల పైగా) బంగారు పతకాలు గెలుచుకున్నారు, అలాగే కుర్మ రావు మెండా, వార్డర్, చర్లపల్లి సెంట్రల్ జైల్ (60-67 కిలోలు) కాంస్య పతకం సాధించాడు. మహిళల కుమితి విభాగంలో , జె. శ్రవంతి, హెడ్ వార్డర్, జిల్లా జైల్, కరీంనగర్ (50-60 కిలోలు) బంగారు పతకం గెలుచుకుంది. తెలంగాణ మహిళల టీం కుమితి విభాగంలోకోమలత డోలు, వార్డర్, జిల్లా జైల్ కరీంనగర్, జె. శ్రవంతి (కెప్టెన్), మరియు ఎం. కల్పన, వార్డర్, స్పెషల్ ప్రిజన్ ఫర్ ఉమెన్, చంచల్ గూడ, హైదరాబాద్‌పురుషుల టీమ్ కుమితి విభాగంలో కాంస్య పతకం సాధించారు. తెలంగాణ పురుషుల టీమ్‌కుర్మ రావు మెండా (కెప్టెన్), నేథి రాజేష్, కాశీశ్వర బాబు , మామిడి పరాశరన్,తరుణ్ పొట్టబతిని, గంపల రత్నం క్రావ్ మాగాలో, తెలంగాణ వ్యక్తిగత మరియు టీమ్ ఈవెంట్లలో బంగారు పతకాలను గెలుచుకొని అత్యున్నత ప్రదర్శన కనబరిచారు. క్రావ్ మాగా వ్యక్తిగత ఈవెంట్ బంగారు పతకాలు కాశీశ్వర బాబు (కెప్టెన్) ధనవత్ మోహన్, కుర్మ రావు మెండా గెలుచుకున్నారు. క్రావ్ మాగా టీమ్ ఈవెంట్ లో గంపల రత్నం (కెప్టెన్), నేథి రాజేష్, కాశీశ్వర బాబు , కుర్మ రావుమెండా, మామిడి పరాశరన్, మరియు దనవత్ మోహన్ బంగారు పతకం గెలుచుకున్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్, కరాటే కోచ్ డా.జి.ఎస్. గోపాల్ రెడ్డి మార్గదర్శనంలో కరాటేల మరియు క్రావ్ మాగా లో వీరు మెడల్స్ సాధించారు. గెలుపొందిన కరాటే క్రీడాకారులను డా. సౌమ్య మిశ్రా అభినదించారు. వారి కృషి మరియు కఠిన శిక్షణ తెలంగాణకు మొత్తం చాంపియన్‌షిప్ సాధించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎన్. మురళి బాబు, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ జైలు శాఖ, డా. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ జైలు శాఖ, హైదరాబాద్ రేంజ్, హైదరాబాద్‌బీ మరియు ఎ. శ్రీధర్, సూపరింటెండెంట్ ఖమ్మం జిల్లా జైల్, , శీను నాయక్ డి.ఎస్.పి. పాల్గొన్నారు. ఈ మీట్లో తెలంగాణ రాష్ట్ర ప్రదర్శన అత్యున్నత క్రీడా నైపుణ్యం, జట్టు పద్ధతి, మరియు జైల్ సిబ్బంది ప్రొఫెషనల్ నైపుణ్యం మరియు క్రమశిక్షణకు దేశవ్యాప్తంగా ఒక ప్రమాణం ఏర్పాటు చేస్తుంది అని అన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాలుగా చింతపట్ల గ్రామ సరస్వతీ పుత్రులు పున్న రమేష్, వస్పరి మల్లేష్ లు

**యాచారం వెలుతురు సెప్టెంబర్13:**



యాచారం మండలం చింతపట్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పున్న రమేష్ గత 27 సంవత్సరాలు గా ఉపాధ్యాయుడిగా భాద్యతలు కందుకూరు యాచారం షాబాద్, మంచాల కీసర మండలాలతో పాటు ప్రస్తుతం మాడ్గుల మండలం జిల్లా పరిషత్ పాఠశాల అందుగుల పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్ గా భాద్యతలు నిర్వహిస్తు ఉపాధ్యాయ వృత్తి అనేది కేవలం ఉద్యోగం కాదని ఎందరో విద్యార్థుల భవిష్యత్ బంగారు బాటలు వేసే ఒకమార్గం అంటు తన విధులు నిర్వహిస్తున్నారు మరోక ప్రభుత్వ టీచర్ వస్పరి మల్లేష్ గత 15 సంవత్సరాలుగా తన సొంత మండలం అయిన యాచారం మండలంలోని యుపిఎస్ మొండిగౌరెల్లి మరియు ప్రస్తుతం యుపిఎస్ తక్కళ్లపల్లి పాఠశాలలో ఎస్ జి టి టీచర్ గా ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావిస్తూ ఎంతో అంకితభావంతోతనవిధులు నిర్వహిస్తున్నారు వీరి సేవలను గుర్తించిన విద్యాశాఖ అధికారులు సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ఈ నెల 10వ తేది బుధవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి టీచర్ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కాలే యాదయ్య సుశీందర్ రావు చేతుల మీదుగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేసి పూలమాల మరియు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈశుభసందర్భంగా అవార్డు గ్రహీతలు పున్న రమేష్ మరియు వస్పరి మల్లేష్ లను మండల విద్యాధికారులు తోటి ఉపాధ్యాయులు చింతపట్ల గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో తోటి ఉపాధ్యయులు చింతపట్ల గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి పాలనలో జూబ్లీ హిల్స్ కు మహర్దశ

**- హైదరాబాద్ విశ్వ నగరంగా మార్చాలనే పట్టుదలతో ప్రజా ప్రభుత్వం**

**- ఉప ఎన్నికలో ప్రభుత్వానికి మద్దతుగా జూబ్లీ హిల్స్ ఓటర్లు తీర్పు ఇవ్వాలి.**

**- మంత్రి తుమ్మల**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 13:**

.సీఎం రేవంత్ రెడ్డి పాలనలో జూబ్లీ హిల్స్ కు మహర్దశ పట్టిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు.శనివారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ. 377.35 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వం బాధ్యతని తెలిపారు.కృష్ణ నగర్ యూసఫ్ గూడ బస్తీ, ఎల్.ఎన్ నగర్ వెంకటగిరి, యూసఫ్ గూడ డివిజన్ పరిధిలో సీసీ రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగు పడతాయని మంత్రి తుమ్మల తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం, సర్కిల్-19, ఎస్.ఎల్.పి. జోన్ పరిధిలోని పలు వార్డులలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ లోక్‌సభ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## యూరియా బాధలు పట్టించుకోని రేవంత్ సర్కార్

**- మండిపడ్డ మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి**

**నిజామాబాద్,సెప్టెంబరు13 ( వెలుతురు):**



రైతులు యూరియా కోసం విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరి పొట్ట దశలో ఉంది. వారం రోజుల్లో యూరియా రాకపోతే రైతుల దిగుబడి తీవ్రంగా పడిపోతుంది. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ముంచుతున్నారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి మాటలు బుడ్డ ర్ ఖాన్ మాటల్లా ఉన్నాయి. అబద్ధపు హామీలే తప్ప రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదు. కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్న ఆలోచన తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన విమర్శలు చేశారు. రెండు లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసి రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా పూడ్చలేదు. నాలుగు లక్షల కోట్లతో ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టావా? ఒక బ్రిడ్జ్ అయినా కట్టావా? అని ప్రశ్నించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేకుంటే రైతులతో పాటు- మహిళలను తీసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. 'కబర్దార్... ఇక మౌనంగా ఉండం' అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ల్యాండ్ సెటిల్‌మెంట్‌లో తేడాలు

**- రియల్టర్ శ్రీకాంత్ రెడ్డి హత్యపై పోలీసులు**



**హైదరాబాద్,సెప్టెంబరు13 ( వెలుతురు):**

కుషాయిగూడ రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన విషయాలను కుషాయిగూడ పోలీసులు శనివారం మీడియాకు వెల్లడించారు. వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. శాంతినగర్, లాలాపేట్ ప్రాంతాల్లో ఆయన వ్యాపారం చేస్తున్నాడు. అయితే, లాలాపేట్‌కు చెందిన డానియల్, ధన్‌రాజ్‌లను బౌన్సర్లుగా పెట్టుకున్నాడు . వీరిద్దరిపైనా లాలాపేట్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్లు- ఉన్నాయి. భోగారంలో ఓ భూమి విషయంపై శ్రీకాంత్ రెడ్డి డీల్ చేస్తున్నాడు. అందులో సహాయం చేసినందుకు డానియల్, ధన్‌రాజ్‌కు ఒక్కొక్కరికి రూ. కోటి ఇస్తానని ఆయన హామీ ఇచ్చాడు. కానీ డబ్బు ఇవ్వకుండా జాప్యం చేశాడు శ్రీకాంత్ రెడ్డి. ఆయనను తొలగించి ల్యాండ్ సెటిల్‌మెంట్‌ను చేసి డబ్బులు తామే తీసుకోవాలని నిందితులు ప్లాన్ చేశారు. గతంలో ధనరాజు ప్రవర్తన నచ్చకపోవడంతో పనిలో నుంచి తీసేశాడు శ్రీకాంత్ రెడ్డి. అయితే, మళ్లీ తిరిగి కొద్దిరోజుల క్రితమే ధనరాజును పనిలో చేర్చుకున్నాడు శ్రీకాంత్ రెడ్డి. వ్యక్తిగత గొడవలు, ల్యాండ్ సెటిల్‌మెంట్ విషయంలో కక్ష పెంచుకున్నాడు ధనరాజ్. ఈ క్రమంలోనే శ్రీకాంత్ రెడ్డిని నిందితులు హత్య చేసినట్లు కుషాయిగూడ పోలీసులు అనుమానిస్తున్నారు.

## పాడుబడ్డ పాఠశాలలో మత్తుపదార్థాల తయారీ

**- దాడిచేసి పట్టుకున్న ఈగిల్ టీమ్**

**హైదరాబాద్,సెప్టెంబర్13( వెలుతురు):**

మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు- చేసిన ఈగల్ టీమ్ మరో భారీ మత్తు పదార్థాల రాకెట్ గుట్టును రట్టు చేసింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై దాడి చేసింది. పాత పాఠశాల భవనంలో ఆల్ప్రాజోలం అనే మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్న ముఠాను ఈగల్ టీమ్ పట్టుకుంది. మత్తు మందు తరలిస్తుండగా.. నలుగురు సభ్యులతో కూడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పాఠశాల నుంచే వీరంతా దందా కొనసాగిస్తు న్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో రూ.కోటి విలువైన 7 కిలోల అల్ప్రాజోలం, అల్ప్రాజోలం తయారు చేసే యంత్రాలు, ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు- రూ.20 లక్షల నగదు, కల్లులో కలిపే పౌడర్‌ని కూడా సీజ్ చేశారు.

## లోయర్ మానేర్ డ్యామ్‌లో వలకు చిక్కిన అరుదైన చేప

**కరీంనగర్,సెప్టెంబరు13 ( వెలుతురు):**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో లోయర్ మానేర్ డ్యామ్ లో వలకు అరుదైన భారీ చేప చిక్కింది. రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన బోళ్ల భూమయ్య అనే మత్స్యకారుడు రోజువారి లాగే చేపలు పట్టేందుకు శనివారం ఉదయం మానేరు డ్యామ్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో తన వలలు తీస్తుండగా ఎర్ర రంగులో ఉన్న వెరైటీ- చేప భారీ సైజులో కనిపించడంతో పైకి తీసి గమనించాడు. ఇట్లాంటి చేప ఇప్పటివరకు లోయర్ మానేరు రిజర్వాయర్ లో కనిపించలేదని మత్స్యకారులు తెలిపారు. ఇది ఉత్తర ప్రదేశ్ కు చెందిన చేపగా పలువురు చెబుతున్నారు. ఈ వెరైటీ- చేప చూసేందుకు గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.

# కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఔదార్యం

తాజాగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న అంధ బాలుడి కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోంకా తండాకు చెందిన వికాస్ నాయక్ మూడేళ్ల వయస్సులో అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో అతడు కంటి చూపును కోల్పోయాడు. అతడి తల్లిదండ్రులు ఎన్ని ఆస్పత్రులకు తిరిగినా..వికాస్‌కు చూపు మాత్రం రాలేదు. ప్రస్తుతం నిజామాబాద్‌లోని అంధుల పాఠశాలలో వికాస్ ఐదో తరగతి చదువుతున్నారు. ఇక అతడికి చూపు లేకున్నా వికాస్ నాయక్.. గాయకుడిగా రాణిస్తున్నాడు. అయితే వికాస్ నాయక్ తండ్రికి రెండు కిడ్నీలు పాడైపోయి.. మంచం పట్టాడు. వికాస్ కంటి చూపు కోసం.. అతడి తండ్రి చికిత్స కోసం ఆ కుటుంబం భారీగా అప్పు చేసింది. దీంతో అసలుతోపాటు వడ్డీ సైతం భారీగా పెరిగిపోయింది. అప్పు వడ్డీ కలిసి.. దాదాపు రూ. 6 లక్షలకుపైగా దాటింది. ఈ నేపథ్యంలో ఇటీవల వికాస్ కుటుంబ సభ్యులు.. జగ్గారెడ్డిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించి.. తమకు సహాయం చేయాలంటూ జగ్గారెడ్డికి అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో శనివారం సంగారెడ్డిలోని తన నివాసానికి వికాస్ కుటుంబాన్ని జగ్గారెడ్డి పిలుపించుకున్నారు. ఈ సందర్భంగా రూ. 7.50 లక్షల చెక్కును వికాస్ కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అంధుడైన వికాస్ గానం చేసిన పాటలకు జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. వికాస్‌కు స్మార్ట్ ఫోన్‌ను కొనుగోలు చేసి అందజేశారు. తాను ఇచ్చిన నగదుతో అప్పు తీర్చడమే కాకుండా.. యూట్యూబ్ చానల నిర్వహించుకునేందుకు మిగిలిన మొత్తాన్ని వినియోగించాలంటూ వికాశ్ కుటుంబ సభ్యులకు పీసీసీ వర్కిగ్ ఆ డబ్బుతో అప్పును పూర్తి తీర్చడమే కాకుండా యూట్యూబ్ ఛానల్ నిర్వహణకు మిగిలిన మొత్తాన్ని వెచ్చించాలని వికాస్‌కు సూచించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ.. బాగా చదువుకుని కలెక్టర్ అవడమే తన లక్ష్యమని వికాస్ నాయక్ ఈ సందర్భంగా జగ్గారెడ్డికి వివరించారు. అనంతరం స్వయంగా ఆయనే కారును ఏర్పాటు- చేసి వికాస్ నాయక్ కుటుంబాన్ని వారి స్వస్థలానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పంపించారు.

# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల మచిలీపట్నంలో చోటు- చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్లాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్లాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు- కూమిటీ-లోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ-సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు.

# వచ్చే జూన్‌లో ఎగరనున్న విమానాలు

పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీ-కి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు- గుర్తించామని చెప్పారు. మార్చి, ఏప్రిల్‌లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ- కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ- పెంచేందుకు దృష్టి సారించామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ 100 శాతం పనులు అయ్యాయని.. -టె-ర్మినల్ 79, ఏటిసి 90, బిల్డింగ్స్ 62, కనెక్టింగ్ రోడ్లు 68 శాతం పూర్తయిందని వెల్లడించారు. 2026 జూన్ లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 2026 లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్ పోర్ట్ అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ ఎలైన్మెంట్ మార్చారన్నారు. పెట్టు-బడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ అని విమర్శించారు.. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే వైసీపీ అడుగడుగునా అడ్డు పడుతుందని ఆరోపించారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడ్ లో చేయడానికి ప్రయత్నిస్తున్నామని.. కానీ వైసీపీ రౌడీయిజం చేస్తుందన్నారు. రెండు దశల్లో భోగాపురం విమానాశ్రయం నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. రూ.4,592 కోట్ల వ్యయంతో తొలు దశలో 22 ఏరో బ్రిడ్జులు, 81,000 చదరపు మీటర్ల టెర్మినల్ బిల్డింగ్ నిర్మించనున్నారు. 2,203 ఎకరాల్లో విమానాశ్రయం విస్తీర్ణం పూర్తి చేయనున్నారు. ఇతర అవసరాలకు ఇటీవల మరో 500 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఒక్కోటీ- 3.8 కి.మీ. పొడవుతో రెండు రన్‌వేలు నిర్మిస్తున్నారు. ఏటా ప్రయాణికులు ఆరంభంలో 60 లక్షలమంది ఉండగా, అంచెలంచెలుగా ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. 2030 ప్రారంభంలో రెండోదశ నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.

# నిండుకుండలా గాజులదిన్నె

**కర్నూలు,సెప్టెంబరు13 ( వెలుతురు):**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కర్నూలు జిల్లాలోని ప్రధాన జలాశయమైన గాజుల దిన్నె ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతోంది. మూడేళ్ల తర్వాత ఈ ప్రాజెక్టు నిండింది. ఇన్‌ఫ్లో పెరగడంతో మూడు గేట్లు- ఎత్తి 10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నిండుకుండలా ఉన్న జలాశయాన్ని చూసి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# మానవ మృగాలకు శిక్ష పడాల్సిందే..!

- 2012 నాటి ఘటనను, చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్న బండి సంజయ్
- సంజయ్ పోరాట ఫలితంగానే నిందితులకు బిగుసుకున్న ఉచ్చు
- అత్యాచార బాధితురాలికి అండగా నిలబడి బాధితురాలి కుటుంబానికి భరోసా
- ఈ తీర్పు నేపథ్యంలో బాధితురాలి పక్షాన తాను చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్న బండి సంజయ్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 13:**
ఢిల్లీలో నిర్భయ సంఘటన జరిగిన సమయంలోనే 2012 డిసెంబర్ 17న అప్పటి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం నకిరే కొమ్ములలో ఓ యువతిని దారుణంగా గ్యాంగ్ రేప్ చేసిన నిందితులకు శిక్ష పడాలని నాటి బీజేపీ నాయకుడు, నేటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అలుపెరగని పోరాటమే చేశారు. బాధితురాలికి అండగా నిలబడి వరుసగా చేసిన పోరాటలతో నిందితులని అరెస్ట్ చేయించడమే కాకుండా వారిపై కేసు నమోదు చేయించారు. అప్పట్లో ఈకేసును తేలిగ్గా తీసుకున్న పోలీసులు బండి సంజయ్ చేసిన పోరాటం వల్లనే శనివారం రోజున నిందితులకు శిక్ష పడింది. కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించి నాటి ఘటనను, బాధితురాలి పక్షాన చేసిన పోరాటాలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.... నాడు కోహెడ మండల యువతిని దారుణంగా గ్యాంగ్ రేప్ చేశారని తెలిసిన వెంటనే నా మనసు చలించిపోయింది. ఆరోజు కోహెడ వెళ్లిన నేను చేసిన పోరాటాలు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయి. ఆనాడు గ్యాంగ్ రేప్ చేసిన రాక్షసులకు శిక్ష పడేదాకా కదిలేది లేదని విద్యార్థులు, యువకులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిన విషయాలన్నీ నా కళ్ల ముందు మెదులుతున్నాయి. ఆనాడు ఈ ఘటనను దారి మళ్లించేందుకు అప్పటి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేసింది.. అయినా నేను, నాతోపాటు యువత వెనుకడుగు వేయకుండా పోరాడిన. మా పోరాటాల ఫలితంగానే నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసింది.



తగిన ఆధారాలను సేకరించిన ఫలితంగా నేడు నిందితులకు శిక్ష పడింది. నేరస్తులు ఎప్పుడు చట్టం కళ్ళనుంచి తప్పించుకోలేరు. ఆలస్యమైనా.. ఆ యువతికి జరిగిన అన్యాయానికి నిందితులకు తగిన శిక్ష పడింది

# మానభంగం మరియు హత్య కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, ( యావజ్జీవ కారాగార శిక్ష) 1,50,000/- రూపాయల జరిమానా.

- పోలీస్ స్టేషన్ కోహెడ
- నేరం చేసిన నేరస్తులకు శిక్షలు పడ్డప్పుడే బాధితులకు సరైన న్యాయం జరిగినట్లు
- నేరం చేసిన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరు.
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.
- నేరస్తుని వివరాలు పింగళి నరేందర్ రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి, వయస్సు 45 సంవత్సరములు, నివాసం నవాబుపేట, మండలం చిగురుమామిడి.

**కరీంనగర్ ఉమ్మడి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 13:**
పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., కేసు వివరాలు తెలియపరుస్తూ ఫిర్యాది గట్టు కృష్ణస్వామి తండ్రి వెంకటయ్య, వయస్సు 55 సంవత్సరములు, కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నకరే కొమ్ముల మధిర గ్రామం పరివేద, తన కూతురు గీత వయసు 21 సంవత్సరాలు తేదీ: 17-12-2012 నాడు ఉదయం నాలుగు గంటలకు ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి రానందున చుట్టుపక్కల మరియు బంధువుల దగ్గర వెతికిన ఎలాంటి జాడ కనబడలేదు తేదీ: 18-12-2012 నాడు పరివేద గ్రామ శివారులోని వెల్దండ సాయిలు పత్తి చేనులో చనిపోయి ఉన్నదని తెలియగా ఫిర్యాది వెళ్లి చూడగా గీత వేసుకున్న పాయింట్ తొ ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసి చంపినాడని ఫిర్యాది దరఖాస్తు ఇవ్వగా అప్పటి హుస్నాబాద్ సీఐ తిరుమలేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి అన్ని కోణాలల్లో విచారణ చేసి పై నిందితున్ని పట్టుకొని విచారించగా అత్యాచారం చేసి హత్య చేసినానని నేరం ఒప్పుకున్నాడు, పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. హుస్నాబాద్ సీఐ సదన్ కుమార్, తదుపరి పరిశోధన లో టెక్నికల్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కేసు పరిశోధన పూర్తిచేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ వేయడం జరిగింది.
ఆరోజు నుండి ఈరోజు వరకు సిద్దిపేట 1st అడిషనల్ డిస్టిక్ , సెషన్స్ కోర్టులో కేసు విచారణ జరిగింది.
శనివారం రోజున 1st అడిషనల్ డిస్టిక్ , సెషన్స్ జడ్జి వై. జయప్రసాద్, ఇరువురి వాదనలు విన్న తర్వాత పై నేరస్తుని పై నేరం రుజువైన నందున నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, ( యావజ్జీ కారాగార శిక్ష) 1,50,000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది
హుస్నాబాద్ ఏసీపి సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కోర్టులో సాక్ష్యం ఎలా చెప్పాలో సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది.
పై నేరస్థునికి జైలు శిక్ష పడడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యస్. ఆత్మ రాములు, తన వాదనలు వినిపించారు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కోర్టు కానిస్టేబుల్, శివ ప్రసాద్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, కీలక పాత్ర వహించారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్. కేసు ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని అభినందించారు. త్వరలో నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.

# రామన్నపేట ప్రభుత్వ దావకానకు 100 పడకలు గా మంజూరు చేయించండి

- రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తక్షణమే తీసుకువెళ్లాలి.
- కామ్రేడ్ రెబ్బాస్ రాములు ఉద్యమకారులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 13**
ప్రభుత్వ దావకానకు **75** సంవత్సరాలు పూర్తవుతున్న, గత 75 సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజలకు ప్రతినిత్యం ప్రజలకు ప్రాణ త్యాగం చేసిన దావకానకు ఒక పెద్ద దావకాన కావాలని ఈ ప్రాంత ప్రజలు అనేకసార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లిన నిమ్మకు నీరేత్తని విధంగా కాలం గడిచిపోతుందని కామ్రేడ్ రెబ్బస్ రాములు ఒక ప్రకటనలో ఆవేదన వెలిబుచ్చాడు. ఈ ప్రాంత ప్రజల బాగోగుల కోసం పది పడకల నుండి యాభై పడకల వరకు పొడిగించిన కానీ అదే స్థితిలో ఉన్న పాత బిల్డింగు లో వైద్య సిబ్బంది సేవలందిస్తున్నారు. ఈ బిల్డింగులో మరుగుదొడ్లు లేక అటు వైద్య సిబ్బంది గాని ఇక్కడ పేషెంట్ గాని అనేక ఇబ్బందులు







పడుతున్నారు. రోజు ఐదు ఆరు వందల మంది కి కొద్దిమంది డాక్టర్లతో సేవలందిస్తున్నారు. అన్ని విభాగాల డాక్టర్లు లేక అత్యవసర పరిస్థితులలో అటు హైదరాబాద్ గాని, ఇటు నల్లగొండ గాని పో వాల్సిన పరిస్థితి ఏర్పడినది.రామన్నపేట నియోజకవర్గం కేంద్రంగా రద్దు అయిన దగ్గర నుండి ఇప్పటివరకు ఈ మండల పరిధిలోని కొన్ని ప్రభుత్వ సంస్థలు ఇతర మండలాలకు తరలించడం జరిగినది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలం నుండి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాల పరిధిలో ఇక్కడ ప్రాతినిధ్యం వ హిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీరశం దృష్టికి,మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దృష్టికి కూడా వారి పదవి కాలంలో ఇక్కడ ప్రజలు మొరపెట్టుకోగా టిఆర్ఎస్ కాలంలో ఆరోగ్య శాఖగా పనిచేసిన లక్ష్మారెడ్డి గాని,హరీష్ రావు దృష్టికి గాని, ఇప్పుడు ప్రభుత్వంలో దామోదర్ రాజనర్సింహ దగ్గర గాని స్థానిక ఎమ్మెల్యేలు పోయి వారి దృష్టికి తీసుకువెళ్లినా ఎక్కడ ఫలితం లేకపోయినది. తెలంగాణలో గాని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గాని 20 పడకల హాస్పిటల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయతో 100 పడకలుగా మంజూరై నూతన బిల్డింగులుగా ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయి.ఈ మండలం గానీ, ప్రాంతంగాని ఏమి పాపం చేసిందో, తెలియక పోతుంది మండలం నుండి గ్రామాలకు వెళ్లాలన్న,వేరే ప్రాంతానికి వెళ్లాలన్నా రోడ్డు సౌకర్యం లేక బస్సులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే వీరేశం వంద పడకలుగా కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వం సమన్వయంతో సీఎం దగ్గర కూర్చుని వంద పడకలు మరియు 40 కోట్లు మంజూరు చేయించాలని మండల ఉద్యమకారుల ఫోరం మరియు ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వంద పడకల దవఖానా మంజూరు అయితే స్థానిక ఎంపీ ఎమ్మెల్యే ను ఎప్పటికీ ఈ ప్రాంత ప్రజలు మర్చిపోలేరు. లేదా ఈ మూడు నెలల్లో మంజూరు చేయించకుంటే మండల ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో ఇక్కడ ప్రజలను పార్టీల ప్రజా సంఘాలను సమన్వయంతో కదిలించి 6000 మందితో స్థానిక ఎంపీ ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసు లను ముట్టడించి ఒక్కరోజు నిరసన దీక్ష చేస్తామని కామ్రేడ్ రెబ్బాస్ రాములు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# బాయర్ క్రాప్ సైన్స్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు

- అధిక దిగుబడుల కోసం ఆధునిక సాంకేతిక పద్ధతులపై నిపుణుల సూచనలు

**తూప్రాన్, వెలుతురు సెప్టెంబర్ 13:**
రైతు బాగుపడితేనే దేశం బాగుపడుతుందనే నినాదంతో బాయర్ క్రాప్ సైన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తూప్రాన్‌లో శనివారం ఘనంగా రైతు అవగాహన సదస్సు జరిగింది. అధిక దిగుబడులు సాధించడం, చీడపీడల నివారణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులపై నిపుణులు రైతులకు విస్తృతమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరి పంటలో మొగి పురుగును సమర్థవంతంగా నియంత్రించే కొత్త ఉత్పత్తి "బి.ఐ.సి.ఓ.టి.ఏ (బికోట)" గుళికలను రైతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ గుళికలు వేరుయంత్రాన్ని బలపరచడమే కాకుండా అధిక పిలకలు రావడానికి దోహదపడతాయని బాయర్ ప్రతినిధులు వివరించారు. సదస్సులో పాల్గొన్న నిపుణులు రైతులకు పలు సూచనలు చేశారు. సరైన విత్తనాల ఎంపిక, సమయానుకూలంగా పిచికారీ, నేలలో తేమ నిలుపుదల, సేంద్రియ ఎరువుల వినియోగం, నీటి సంరక్షణ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడి సాధ్యమని తెలిపారు. ఆధునిక యంత్రాల వినియోగం, విత్తనాల నాణ్యత, కొత్త రకాల చీడపీడల నివారణకు శాస్త్రీయ పద్ధతులు పాటించాల్సిన అవసరాన్ని నొక్కి







చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన వివిధ గ్రామాల నుండి దాదాపు ఒక వెయ్యి మందికి పైగా రైతులు పాల్గొన్నారు. రైతులు తమ అనుభవాలు, సందేహాలు నిపుణులతో పంచుకుంటూ సమగ్ర సమాచారం పొందారు. కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సులు తరచుగా నిర్వహిస్తే మాకు మరింత సాంకేతిక పరిజ్ఞానం అందుతుంది. అని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో బాయర్ మార్కెటింగ్ లీడ్ శ్రవణ్ గారు, రీజినల్ మేనేజర్ సాయి పదన్ మార్కెటింగ్ మేనేజర్ షద్రక్ అమరి గారు, సతీష్, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కంపెనీ ప్రతినిధులు హామీ ఇచ్చారు.

# ఆర్టీసీ అప్ డేట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ( వెలుతురు)**




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. స్మార్ట్ కార్డులను ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించింది. తెలంగాణ ఆర్టీసీ టికెటింగ్ మరియు బస్ పాస్ వ్యవస్థను ఆధునీకరించడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్రయాణాలకు స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టనుంది. మొదట ఈ సౌకర్యాన్ని విద్యార్థుల బస్ పాస్‌లతో ప్రారంభించి, తరువాత మహిళల కోసం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం లబ్ధిదారులకు విస్తరించనున్నట్లు అధికారిక వర్గాలువెల్లడించాయి. టీజీఆర్టీసీ అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం, బస్ పాస్‌లు పొందడం, రెన్యువల్ చేయడం మరింత సులభం కావడంతో పాటు, సంస్థ డిజిటల్ టెక్నాలజీకి అనుగుణంగా ముందడుగు వేయనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలకుపైగా విద్యార్థి బస్ పాస్‌లు ప్రస్తుతం ఉన్నాయి. ఇప్పటివరకు విద్యార్థులు రెన్యువల్ కోసం ప్రత్యేక కౌంటర్లకు వెళ్లాల్సి వచ్చింది. ప్రతిపాదిత స్మార్ట్ కార్డు వ్యవస్థ అమలులోకి వస్తే, వీటిని డిజిటల్‌గా రీచార్జ్ చేసుకోవచ్చు. ఇకపోతే, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో అమలులో ఉన్న స్మార్ట్ కార్డు మోడళ్లను ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే బెంగళూరు, ముంబై, లక్నో వంటి మహానగరాల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉందని తెలుసుకున్న టీజీఎస్ ఆర్టీసీ అధికారులు రాష్ట్రంలోనూ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పద్ధతిని, అక్కడ స్మార్ట్ కార్డులు మంజూరు చేసే విధానాన్ని అధ్యయనం చేయనుంది. . ఎప్పటి నుంచి అంటే? అధ్యయనం చేసిన తర్వాత... ఆ యా రాష్ట్రంలో సమగ్ర అధ్యయనం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతులను గుర్తించి, తెలంగాణలో ప్రయాణికులకు అనుకూలంగా అమలు చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం రాబోయే నెలల్లో దశలవారీగా ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా ప్రయాణించడానికి మహిళలు తమ ఆధార్ కార్డులు చూపించాల్సి వస్తోంది. స్మార్ట్ కార్డులు ప్రవేశిస్తే ఈ ధృవీకరణ అవసరం ఉండదు. దీంతో ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులు వినియోగించే లక్షలాది మహిళలకు మరింత సౌలభ్యం కలుగుతుందని భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నమూనాలను పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే స్మార్ట్ కార్డుల రూపకల్పన పై టీజీ ఆర్టీసీ తుది నిర్ణయం తీసుకోనుంది.

# ఆలయాల సందర్శనకు రైలు రెడీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ( వెలుతురు)**

దక్షిణాదిన పుణ్య క్షేత్రాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకే దక్షిణాదిన ఉండే అనేక పుణ్య క్షేత్రాలకు నిత్యం దేశం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి వెళుతుంటారు. అయితే దక్షిణ మధ్య రైల్వే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. జ్యోతిర్లింగ దివ్య దక్షిణ యాత్ర పేరుతో ప్రత్యేక రైలును నడపనుంది. ఈ రైలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును నడపనుంది. ఈ నెల 23వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమయ్యే గభారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు దక్షిణాదిన ఉన్న అనేక ఆలయాలను చుట్టివస్తుంది. ఈ ప్రత్యేక రైలు అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చిలోని రంగనాథస్వామి ఆలయం, తంజావూరులోని బృహదీశ్వర ఆలయాలను దర్శించుకునే వీలుంది. సికింద్రాబాద్ నుంచి బయలుదేరి జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు & రేణిగుంట వంటి ముఖ్యమైన స్టేషన్లలో మార్గ మధ్యంలో ఇరువైపులా ప్రయాణికుల కోసం రైలు ఎక్కేందుకు వీలుంది. ఈ యాత్ర మొత్తం ఏడు రాత్రులు, ఎనిమిది రోజుల వ్యవధిలో సాగుతుంది. ఇందులో అన్ని ప్రయాణ సౌకర్యాలు (రైలు మరియు రోడ్డు రవాణాతో సహా), వసతి సౌకర్యం, బోజన వసతిని కూడా కల్పిస్తారు. తిరువణ్ణామలై – అరుణాచలం ఆలయం రామేశ్వరం – రామనాథస్వామి ఆలయం మధురై – మీనాక్షి అమ్మన్ ఆలయం కన్యాకుమారి – రాక్ మెమోరియల్, కుమారి అమ్మన్ ఆలయం త్రివేండ్రం – శ్రీ పద్మనాభస్వామి ఆలయం తిరుచ్చి – శ్రీ రంగనాథస్వామి ఆలయం తంజావూరు – బృహదీశ్వర ఆలయం టూర్ ధర ఒక్కొక్కరికి స్లీపర్ క్లాస్ లో పద్నాలుగువేలు, థర్డ్ ఏసీ టిక్కెట్ ధర 22,500 రూపాయలు, సెకండ్ ఏసీ టిక్కెట్ ధర 29,500 రూపాయలుగా నిర్ణయించారు. దక్షిణ మధ్య రైల్వే నుంచి ఈ రైలులో దక్షిణ భారతంలోని ఆలయాలను దర్శించుకునేందుకు టిక్కెట్లను బుక్ చేసుకోవాలంటే 9701360701, 9281030726, 9281030740, 9281495845 నంబర్లలో సంప్రదించవచ్చు.

# బరితెగిస్తున్న లీడర్లు...

**నల్గొండ, సెప్టెంబర్ 13, ( వెలుతురు)**

సడుకుంటేనే పని జరుగుతుంది.. వారానికి రెండుసార్లు వస్తే చాలుశీర్షిక చదివి మమ్మల్ని తిట్టుకుంటున్నారు కదూ. మీ స్థానంలో మేము ఉంటే అలాగే తిట్టుకునే వాళ్ళం. కనబడితే రెండు చెంపలు వాయించే వాళ్ళం కూడా. ఎందుకంటే ఆ శీర్షిక అలా ఉంది కాబట్టి. వాస్తవానికి ఈ తరహా భాషను ప్రయోగించాలంటే మాకు కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకంటే మా న్యూస్ వెబ్సైట్ ను అందరూ చూడాలనేదే తాపత్రయం. అంటే తప్ప ఒక సెక్షన్ రీడర్స్ చదవాలనేది కాదు. కాకపోతే జరిగిన దారుణం అటువంటిది. ఇటువంటి దారుణాన్ని వెలుగులోకి తీసుకొచ్చే క్రమంలో ఆ తరహా భాష వాడక తప్పడం లేదు. పెద్ద మనసుతో క్షమిస్తారని కోరుకుంటున్నాం. ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలని ఏలుతున్న నాయకులు చెబుతుంటారు. పెద్దపెద్ద సమావేశాలు పెట్టి మరి గొప్పగా వ్యాఖ్యానిస్తూ ఉంటారు. వాస్తవానికి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం పేదవాడికి చేరితే అంతకుమించిన ఆనందం ఇంకొకటి ఉండదు. ఎందుకంటే పథకం అనేది పేదవాళ్లకు చేరినప్పుడు క్రమక్రమంగా పేదరికం తగ్గిపోతుంది. తద్వారా జీవించే హక్కు.. అందరికీ సమానంగా ఉంటుంది. ఒకరి మీద ఆధారపడకుండా స్వశక్తితో బతికే వారి సంఖ్య పెరుగుతుంది. అంతకు మించిన ఆనందం ఇంకెక్కడ ఉంటుంది. పైగా పథకాలను పకడ్బందీగా ప్రభుత్వాలు అమలు చేస్తే.. వాళ్ల అధికారానికి ఇబ్బంది ఉండదు. కానీ మన ప్రభుత్వాలు అలా చేయవు కదా. పథకాల విషయంలో అధికార పార్టీ నేతల నొక్కుడు ఎక్కువగా ఉంటుంది కదా. పైగా అధికార పార్టీ నేతలకు పేటెంట్ రైట్ మాదిరిగా ప్రభుత్వ పథకాలు



ఉంటాయి కదా.. పైగా ఇలాంటి వ్యవహారాలలో ఏ వ్యవస్థలు జోక్యం చేసుకోలేవు. జస్ట్ చూస్తూ ఉంటాయి. పేదలకు పథకాలు కావాలి కాబట్టి నేతల చుట్టూ తిరుగుతూ ఉంటారు. ఆ అధికార పార్టీలో ఉన్న నాయకులు పేదల అవకాశాన్ని ఆసరాగా చేసుకొని రకరకాల వ్యవహారాలకు పాల్పడుతుంటారు. అయితే తెలంగాణలోని ఓ ప్రాంతంలో ఓ ప్రభుత్వ పథకానికి సంబంధించి ఓ మహిళ అధికార పార్టీ నాయకుడిని కలిసింది. మొదట్లో కచ్చితంగా చేస్తానని హామీ ఇచ్చిన అతడు.. ఆ తర్వాత ఆమెను అనేక పర్యాయాలు తన వద్దకు రప్పించుకున్నాడు. వచ్చిన ప్రతి సందర్భంలో ఆమె అందం అతడిని భూమి మీద నిలువనీయకుండా చేసేది. దీంతో అతడు ఆమె అందాన్ని సొంతం చేసుకోవాలని అనుకున్నాడు. ఇందులో భాగంగానే ఆమె ఫోన్ నెంబర్ తీసుకున్నాడు. ఇక అప్పటినుంచి అసలు కథ మొదలుపెట్టాడు. తన వద్దకు రావాలని.. మల్లెపూలు పెట్టుకోవాలని.. అందంగా తయారు కావాలని.. వారానికి రెండుసార్లు వచ్చిపోతే సరిపోతుందని.. డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వ పథకమే కాదు ఇంకా చాలా అందుతాయని ఆఫరించాడు. దీంతో ఆమె భయపడిపోయింది. ఇలాంటిది తప్పని చెప్పింది. అయినప్పటికీ అతడు వినిపించుకోలేదు. దీనికి తోడు మరింత దూకుడుగా వెళ్లడం మొదలుపెట్టాడు.. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె ఒప్పుకుంది. అయితే అతని బాగోతాన్ని మొత్తం ఫోన్లో రికార్డ్ చేసింది. అది కాస్త సోషల్ మీడియాలోకి ఎక్కడంతో ఒక్కసారిగా సంచలనం నమోదయింది. ఇక్కడ పేర్లు బయట పెట్టవచ్చు. ప్రాంతాలతో సహా వెల్లడించవచ్చు. లీగల్ గా ఇబ్బంది అవుతుంది కాబట్టే ఆ వివరాలు బయట పెట్టడం లేదు. సాధారణంగా అధికార పార్టీ అనగానే కార్యకర్తలకు కొమ్ములు ఉండవు. నాయకులకు పేటెంట్ రైట్స్ ఉండవు. అధికారమనేది కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత మారిపోతూ ఉంటుంది. కానీ ఇటువంటి నాయకులు అధికార పార్టీలో ఉంటే మాత్రం అధికారం ఐదేళ్లు కాదు కదా.. ఐదు నిమిషాలు కూడా ఉండదు.

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

**సిద్ధిపేట,సెప్టెంబరు13 ( వెలుతురు):**

గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్ధిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సిద్ధిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్ధమవుతుంది. పోటీ– ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగ నోటిఫికేషన్ వేసింది కేసీఆర్.. పరీక్ష నిర్వహించింది కేసీఆర్.. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్.. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా ఒక అంశాన్ని బట్టి జాబ్ క్యాలెండర్ అని పారిపోయారు. జాబ్ క్యాలెండర్ కాదు అది జాబ్ లెస్ క్యాలెండర్.. ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించారు.. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని. ఏమైంది.? ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసింది. మీ పక్షాన మేము పోరాటం చేసి అసెంబ్లీలో ప్రశ్నిస్తాము. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హరీశ్ అన్నారు. వెటర్నరీ కాలేజ్ ని సిద్ధిపేటలో పెడితే రేవంత్ రెడ్డి కొడంగల్ కి తరలించారు. సిద్ధిపేటకు అన్యాయం చేశారు. వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టించాము. 90శాతం పని పూర్తయింది. ఆ చిన్న పనిని కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రభుత్వం పాజిటివ్ డైరెక్షన్ కంటే నెగటివ్ డైరెక్షన్ లో ఎక్కువ వెళ్తుందని హరీశ్ పేర్కొన్నారు. మరిన్ని జాబ్ మేళాలు మీకోసం ఏర్పాటు– చేస్తామని యువతకు భరోసా కల్పించారు. మొన్న నేను లండన్ కి వెళ్ళినప్పుడు కూడా మన ఐటీ– టవర్లో కంపెనీలు ఏర్పాటు– చేయాలని అక్కడ ఉన్న తెలంగాణ బిడ్డలను కోరడం జరిగింది. ఈసారి ఎంతమందికి అవకాశం వస్తే అంతమంది ఉద్యోగాల్లో చేరాలని కోరుతున్నాను. దాదాపు 30 కంపెనీలు మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇక్కడికి వచ్చాయి. మీ ఆలోచన సిద్ధిపేట నుండి హైదరాబాద్‌కి పరిమితం కావద్దు. ముంబై కో, ఢిల్లీ అక్కడి నుండి ప్రపంచవైపుకు సాగాలి. ఇతర దేశాల్లో మన దగ్గర నుంచి వెళ్లిన పిల్లలు చదువుతూ చిన్న ఉద్యోగం అయినా చేస్తూ వారి కలలను సహకారం చేసుకుంటారు. ఇక్కడ మనమూ ఈ జాబ్ చేయాలా అంటే చిన్న ఉద్యోగం చేయాలనే అనుకుంటాం కానీ అక్కడ ఉద్యోగం చేయడమే గౌరవంగా భావించి చిన్నదైనా, పెద్దదైన చేస్తూ వారి లక్ష్యాన్ని సాధిస్తారు. మీరు కూడా మొదటి అడుగు వేయండి. పోటీ– ప్రపంచంతో పోటీ–పడి జీవితంలో మిమ్మల్ని మీరు సాధించండని హరీశ్ యువతకు హరీశ్ మార్గదర్శనం చేశారు.

# జూపల్లి కామెంట్స్ పై చర్చోపచర్చలు

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 13, ( వెలుతురు)**

ఏ మనిషినైనా సరే ఆశావహ దృక్పథం ఉండాలి. సాధిస్తాను అనే సంకల్పం ఉండాలి. గెలుస్తాను అని నమ్మకం ఉండాలి. అలా అయితేనే ముందుకు వెళ్ళగలుగుతారు. అలాకాకుండా నిరాశతో, నిస్పృహతో, భయంతో ఉంటే ఎప్పటికైనా సరే ఓడిపోతారు. ప్రస్తుతం 30 లక్షణాలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఉన్నట్టు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో నాయకుల్లో ఒక రకమైన భయం కనిపిస్తోంది. గులాబీ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరినప్పటికీ.. ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్ నోటీసులు ఇవ్వడంతో ఒక్కసారిగా స్వరం మార్చారు. తాము అభివృద్ధినిధుల కోసం మాత్రమే ముఖ్యమంత్రిని కలిసినట్టు కవరింగ్ ఇచ్చారు. ఇందులో ఇంకా కడియం శ్రీహరి, మరో ఎమ్మెల్యే వివరణ ఇవ్వాల్సి ఉంది. వీరు మాత్రమే కాదు, మిగతా ఎమ్మెల్యేలు కూడా భయం భయంతోనే ఉన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడుతుంటే విదేశాలకు వెళ్తున్నారు. రైతులు ధర్నా చేస్తుంటే విదేశాల్లో ఉండి వారు వినోదం చూస్తున్నారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదు.. భయపడుతున్న వారి జాబితాలోకి ఇప్పుడు ఈ జాబితాలోకి మంత్రులు చేరిపోయారు. తాజాగా మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులెత్తేశారు.. ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్న ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ లోని బోద్ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని అక్కడి ప్రజలు ఆయనను డిమాండ్ చేశారు. దీనిపై కృష్ణారావు




సంచలన వ్యాఖ్యలు చేశారు. " వచ్చేసారి నేను గెలుస్తానో లేదో తెలియదు. ఒకవేళ నేను గెలిచినా కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందో రాదో తెలియదు. అందువల్లే నేను ప్రజలకు ఎటువంటి హామీ ఇవ్వవలేను.. నా జేబులో నుంచి ఖర్చుపెట్టే డబ్బు అయితే చెప్పగలను. ప్రభుత్వం నుంచి వచ్చేదానికి నేను హామీ ఇవ్వలేను" అని మంత్రి స్పష్టం చేశారు.. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారాయి. మరో రెండు పర్యాయాలు తానే ముఖ్యమంత్రి అని రేవంత్ చెప్పుకుంటుంటే.. కృష్ణారావు చేసిన వ్యాఖ్యలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అదృష్టం మీద నేరుగా విమర్శలు చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వలేదని మండిపడుతున్నారు. ఏకంగా ముఖ్యమంత్రి మాట్లాడుతున్న మాటలకే గట్టి కౌంటర్ ఇస్తున్నారు. పుచ్చుకుపల్లి మాత్రం ఏకంగా కాంగ్రెస్ ప్రభుత్వమే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని స్పష్టం చేస్తున్నారు.. అంటే ఇప్పుడు ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆగ్రహం ఉన్నట్టే కదా.. ప్రభుత్వం చేపడుతున్న ఏ పని కూడా ప్రజల్లోకి వెళ్లడం లేదనే కదా.. మరి దీనిపై ముఖ్యమంత్రి ఎలా స్పందిస్తారు.. ఎలాంటి ప్రకటన చేస్తారనేది చూడాల్సి ఉంది. అన్నట్టు జూపల్లి కృష్ణారావు మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలి రోజుల్లో ఆయన నియోజకవర్గంలో జరిగిన ఓ ఘటన సంచలనం రేపింది. దాని వెనుక ఉన్నది కృష్ణారావు అని ప్రచారం కూడా జరిగింది. అప్పటినుంచి ఆయన ఏ సభలో కూడా ఆశావాహ దృక్పథంతో మాట్లాడటం లేదని గులాబీ నాయకులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి అర్థమైంది కాబట్టి మంత్రులు వాస్తవాలు మాట్లాడుతున్నారని.. కృష్ణారావు జ్ఞానోదయం అయిందని.. మిగతా వారికి కూడా త్వరలోనే అవుతుందని గులాబీ నేతలు అంటున్నారు.

## కాన్ క్లేవ్ పేరుతో వైట్ కాలర్ దోపిడీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ( వెలుతురు)**

రాజకీయ నాయకులు ప్రచారాన్ని కోరుకుంటారు. నిత్యం వార్తల్లో ఉండాలని అనుకుంటారు. తమ గురించి మాత్రమే మీడియా గొప్పగా చెప్పాలని.. తమకు నచ్చని వారిపై నిత్యం రాళ్లు వేస్తూ ఉండాలని.. బురద కుమ్మరిస్తూ ఉండాలని అనుకుంటారు. సహజంగా రాజకీయ నాయకులు కూడా మనుషులే కాబట్టి.. వారికి కూడా ఆశలు ఉంటాయి కాబట్టి తప్పులేదు. కానీ వారి మాదిరిగానే ప్రత్యర్థి నాయకులు కూడా అలానే ఆలోచిస్తారు కాబట్టి.. మీడియాకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుంది. ఒకరి గురించి చెప్తే మరొకరు బాధపడతారని నిశ్శబ్దంగా ఉంటుంది. అయితే నేటి కాలంలో రాజకీయ నాయకులు ఆరి తేరి పోయారు కాబట్టి సొంతంగా మీడియా వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారు. మరికొందరైతే పరోక్షంగా మీడియా వ్యవస్థలను నడిపిస్తున్నారు. గతంలో పత్రికలను మాత్రమే నాయకులు మేనేజ్ చేసేవారు. కొంతకాలానికి న్యూస్ చానల్స్ వచ్చాయి. ఇప్పుడు సోషల్ మీడియా గ్రూపులు అదనంగా జత కూడిపోయాయి. ఆయనప్పటికీ రాజకీయ నాయకులకు ప్రచార యావ తగ్గడం లేదు. పైగా తమ మాటలను మాత్రమే ప్రజలు వినాలి అని కోరిక వారిలో అంతకంతకు పెరిగిపోతోంది. రాజకీయ నాయకుల ప్రచార పిచ్చిని కొన్ని మీడియా సంస్థలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. అయితే చేసేది ఎలాగూ వైట్ కాలర్ దోపిడీ కాబట్టి మీడియా అధినేతలు దానికి సరికొత్త పేరు పెడుతున్నారు. విదేశాలలో ఎన్నికలు జరిగినప్పుడు పోటీలో ఉండే ఇద్దరు నాయకులను ఒకే వేదిక మీద తీసుకొస్తారు. అక్కడ ఉన్న పాత్రికేయులు రకరకాల ప్రశ్నలు అడుగుతారు. దానికి ఆ ఇద్దరు నాయకులు సమాధానాలు చెప్తారు. ఇందులో ఎటువంటి మీడియా స్వార్థం ఉండదు. పెయిడ్ భజన అంతకంటే ఉండదు. కాకపోతే ప్రజలకు వాస్తవాలు తెలిసే అవకాశం ఉంటుంది. కానీ మన దేశంలో ఎన్నికలు లేకున్నా.. ఏదో జరిగిపోతోంది అనే భ్రమను కల్పించడంలో మీడియా ఆరి తేరిపోయింది. పైగా దానికి కాన్ క్లేవ్ అని పేరు పెట్టి.. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులను పిలుస్తోంది. పేరుకు భవిష్యత్తు కాలంలో దేశం పరిస్థితి ఏమిటి? రాష్ట్రాల పరిస్థితి ఏమిటి? అని చెబుతుంది. కానీ అంతర్గతంగా మాత్రం పెయిడ్ భజన. ఒక ముక్కలో చెప్పాలంటే అధికార పార్టీ దగ్గర కొంత.. ప్రతిపక్ష పార్టీ దగ్గర కొంత డబ్బులు తీసుకొని.. మీరు



మంచివారే.. వారు కూడా మంచివారే.. వెరసి మనమంతా మంచివారమే అనే సందేశాన్ని ఓట్లు వేసిన ప్రజలకు ఇస్తుంది. ఎన్నో మీడియా సంస్థలు కాన్ క్లేవ్ లు నిర్వహించాయి. ఇంతవరకు అధికార పార్టీ చేసిన తప్పులను గాని.. ప్రతిపక్ష పార్టీ చేసిన అన్యాయాలను గాని వెలుగులోకి తీసుకురాలేకపోయాయి. న్యూట్రల్ గా ఉండాల్సిన మీడియా హౌస్ లోకి ఒక రాజకీయ నాయకుడు ప్రవేశించాడు అంటేనే దాని వెనుక ఏం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. స్థూలంగా చెప్పాలంటే ఒకప్పుడు రాజకీయ నాయకుల నుంచి యాడ్స్ తీసుకునేవారు. ఆ తర్వాత పెయిడ్ ప్రమోషన్ మొదలుపెట్టారు. ఇప్పుడేమో కాన్ క్లేవ్ లు నిర్వహిస్తున్నారు. పేర్లు మాత్రమే తేడా.. చేసే వైట్ కాలర్ దోపిడీ మాత్రం ఒకటే.

# గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం

- హరీష్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్13( వెలుతురు):**
గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేయాలనుకోవడం దుర్మార్గమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పోస్టులకు మంత్రులు, అధికారులు రూ. లక్షలు లంచం అడిగారని చెబుతున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. గ్రూప్-1 పోస్టులకు రూ. లక్షల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలనుకోవడం సిగ్గు చేటు- అని తప్పుదిద్దుకోకుండా అప్పీల్ కి వెళ్లాలనుకోవడం సరికాదని విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని, అసెంబ్లీలో నిలదీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు.

# వనదుర్గ ఆలయానికి వరదపోటు

- మరోమారు ఆలయం మూసివేత



**మెదక్, సెప్టెంబర్13( వెలుతురు):**
జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వద్ద వరద ప్రవాహం మరోసారి పెరిగింది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మంజీరానదిలో వరద ఉధృతి పెరిగింది. గర్భగుడి ముందు నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఆలయాన్ని మరోసారి అధికారులు మూసివేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులుగా మూతపడిన ఈ ఆలయం మూడ్రోజుల క్రితమే అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. ఇంతలోనే మరోసారి వరద పెరగడంతో ఆలయాన్ని మూసివేయాల్సి వచ్చింది. శనివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం చేపట్టి సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. దుర్గామాతకు రాజగోపురంలో పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు రాకుండా కట్టడి విధించారు.

# ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

- పలు జిల్లాల ఎస్పీల బదిలీలు..నియామకాలు

- తిరుపతి ఎస్పీగా తిరిగి సుబ్బారాయుడు నియామకం




**అమరావతి, సెప్టెంబర్13( వెలుతురు):**
మొన్న ఐఎఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, వీటిలో ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు- జారీ చేసిన ఉత్తర్వుల్లో సీఎస్ స్పష్టం చేశారు. తిరుపతి ఎస్పీగా గతంలో తొలగించిన సుబ్బారయుడుని తిరిగి నియమించారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ: రాహుల్ మీనా, బాపట్ల జిల్లా ఎస్పీ: ఉమామహేశ్వర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ: అజితా వేజెండ్ల,తిరుపతి జిల్లా ఎస్పీ: సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లా ఎస్పీ: ధీరజ్ కునుగిలి,వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ: నచికేత్, నంద్యాల జిల్లా ఎస్పీ: సునీల్ షెరాన్ కొత్త ఎస్పీలుగా నియమితులయ్యారు. విజయనగరం జిల్లా ఎస్పీ: ఎ.ఆర్.దామోదర్, కృష్ణా జిల్లా ఎస్పీ: విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లా ఎస్పీ: వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీ: డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీ: హర్షవర్ధన్ రాజు,చిత్తూరు జిల్లా ఎస్పీ: తుషార్ డూడి,శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ: సతీష్ కుమార్ వీరంతా ఈ జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేయబడ్డారు. మరోవైపు శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యథాతథంగా కొనసాగుతారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఉంది. ఇక, ఈ వారంలో రోజుల వ్యవధిలోనే రెండు దశల్లో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆ వెంటనే ఐపీఎస్ అధికారులను కూటమి ప్రభుత్వం బదిలీ చేసింది.

# రేణు అగర్వాల్ హత్య కేసులో పురోగతి

- ఇద్దను నిందితులను పట్టుకున్న పోలీసులు

- పనికి పెట్టుకునే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కమిషనర్





**హైదరాబాద్, సెప్టెంబర్13( వెలుతురు):**
నగరంలో సంచలనం సృష్టించిన కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు- పోలీసులు తెలిపారు. నిందితులను రాంచీలో పట్టుకున్నట్లు- వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి మీడియాకు వివరించారు. హత్య అనంతరం నిందితులు క్యాబ్‌లో రాంచీకి పరారైనట్లు చెప్పారు. హఫీజ్‌పేట నుంచి సికింద్రాబాద్ వెళ్లి అక్కడి నుంచి రైలులో రాంచీకి వెళ్లామనుకున్నారనీ.. అయితే అక్కడ పోలీసుల కదిలికలు చూసి క్యాబ్ తీసుకుని పరారయ్యారని వివరించారు. ఈ హత్యక్రమంలో సిపి పలు సూచనలు చేశారు. ఇంట్లో ఎవరినైనా ఇంట్లో పనికి పెట్టుకునే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు. వారి నేపథ్యం గురించి ఆరా తీయాలని పేర్కొన్నారు. మొత్తం 7 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారని చెప్పారు. రోల్డ్ గోల్డ్ నగలు చూసి ఇంట్లో భారీగా బంగారం ఉందని నిందితులు భావించారని తెలిపారు. కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్న యువకుడు.. మరొకరు కలిసి ఆమెను చేతులు, కాళ్లు తాళ్లతో కట్టేసి.. చిత్రహింసలు పెడుతూ.. తలపై కుక్కర్‌తో కొట్టి హత్య చేశారు. నగదు, బంగారం దోచుకెళ్లారు. హత్య చేశాక.. అదే ఇంట్లో తాపీగా స్నానం చేసి.. యజమానికి చెందిన ద్విచక్ర వాహనంపైనే పరారయ్యారు. కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో బుధవారం సాయంత్రం ఈ దారుణం చోటుచేసుకుంది. దీనిని సవాల్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకున్నారు.

# దొరకని యూరియా..తప్పని పడిగాపులు

**సూర్యాపేట సెప్టెంబర్13( వెలుతురు):**
అర్ధరాత్రి జాగారం చేస్తున్న వీరంతా అన్నం పెట్టే అన్నదాతలు . పంటకు అత్యంత ముఖ్యమైన యూరియా కోసం రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తూ , తమ పంటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు . మీరు చూస్తున్న ఈ రైతుల అరిగోస దృశ్యాలు సూర్యాపేట పీఏసీఎస్ ముందు దర్శనమిస్తున్నాయి . వర్షాలు బాగా పడటంతో పంటలు వేసుకున్న రైతులకు ఇప్పుడు యూరియా అవసరం ఏర్పడింది కానీ, డీలర్ల దగ్గర సరైన మోతాదులో యూరియా దొరకడం లేదు . దీంతో ఎక్కడ యూరియా దొరుకుతుందో తెలుసుకుని, అక్కడికి వెళ్లి బారులు తీరుతున్నారు . తమకు యూరియా దొరుకుతుందో లేదో తెలియకపోయినా, ఒకవేళ దొరికినా, తెల్లారేసరికి నిండుకుంటుందేమోననే భయంతో రాత్రంతా అక్కడే జాగారం చేస్తున్నారు . పగలు దుకాణాల ముందు గంటల తరబడి వేచి చూస్తుండగా యూరియా దొరక్క రాత్రిళ్ళు సైతం జాగారంతో దైన్యంగా విక్రయ కేంద్రాల దగ్గర , గోడౌన్ల ముందు పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి . కుటుంబ సభ్యులకు దూరంగా, చలిలో గజగజ వణుకుతూ యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతుల దీనస్థితి మనసును కదిలిస్తుంది. పంటలు పండించడానికి ఒక వైపు కష్టపడుతూనే , ఇప్పుడు ఎరువుల కోసం ఇలా అష్టకష్టాలు పడాల్సి వస్తోంది అని రైతులు వాపోతున్నారు . సమాజానికి అన్నం పెట్టే ఈ రైతుల దయనీయ పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది . యూరియా సరఫరాలో ఉన్న లోపాలను సరిచేసి , రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని లేకపోతే , తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొని, పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని రైతు సంఘాలు కోరుతున్నాయి . ఈ సమస్యకు వెంటనే ఒక పరిష్కారం చూపకుంటే, పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపి ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు . రైతుల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. అర్ధరాత్రి జాగారం చేస్తున్న వీరంతా అన్నం పెట్టే అన్నదాతలు . పంటకు అత్యంత ముఖ్యమైన యూరియా కోసం రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తూ , తమ పంటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు . మీరు చూస్తున్న ఈ రైతుల అరిగోస దృశ్యాలు సూర్యాపేట పీఏసీఎస్ ముందు దర్శనమిస్తున్నాయి . వర్షాలు బాగా పడటంతో పంటలు వేసుకున్న రైతులకు ఇప్పుడు యూరియా అవసరం ఏర్పడింది కానీ, డీలర్ల దగ్గర సరైన మోతాదులో యూరియా దొరకడం లేదు . దీంతో ఎక్కడ యూరియా దొరుకుతుందో తెలుసుకుని, అక్కడికి వెళ్లి బారులు తీరుతున్నారు . తమకు యూరియా దొరుకుతుందో లేదో తెలియకపోయినా, ఒకవేళ దొరికినా, తెల్లారేసరికి నిండుకుంటుందేమోననే భయంతో రాత్రంతా అక్కడే జాగారం చేస్తున్నారు . పగలు దుకాణాల ముందు గంటల తరబడి వేచి చూస్తుండగా యూరియా దొరక్క రాత్రిళ్ళు సైతం జాగారంతో దైన్యంగా విక్రయ కేంద్రాల దగ్గర , గోడౌన్ల ముందు పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి . కుటుంబ సభ్యులకు దూరంగా,



చలిలో గజగజ వణుకుతూ యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతుల దీనస్థితి మనసును కదిలిస్తుంది. పంటలు పండించడానికి ఒక వైపు కష్టపడుతూనే , ఇప్పుడు ఎరువుల కోసం ఇలా అష్టకష్టాలు పడాల్సి వస్తోంది అని రైతులు వాపోతున్నారు . సమాజానికి అన్నం పెట్టే ఈ రైతుల దయనీయ పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది . యూరియా సరఫరాలో ఉన్న లోపాలను సరిచేసి , రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని లేకపోతే , తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొని, పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని రైతు సంఘాలు కోరుతున్నాయి . ఈ సమస్యకు వెంటనే ఒక పరిష్కారం చూపకుంటే, పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపి ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు . రైతుల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# కొత్త కార్డుల కష్టాలు

- ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు





**వరంగల్, సెప్టెంబర్13( వెలుతురు):**
తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన ప్రభుత్వం.. కొత్త వారికి కూడా సెప్టెంబర్ కోటా రేషన్ విడుదల చేసింది. అయితే వీరిలో చాలా మందికి డీలర్లు రేషన్ ఇవ్వడం లేదు. కారణం ఈకేవైసీ పూర్తి చేయకపోవడం. కొందరు ఈకేవైసీ పూర్తి చేసినా.. ఆధార్ అప్‌డేట్ లేకపోవడంతో వారి రేషన్ కార్డు ఈకేవైసీ రావడం లేదు. దీంతో వారంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. జూన్ నెలలోనే మూడు నెలల రేషన్ పంపిణీ చేసిన ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుంచి తిరిగి రేషన్ పంపిణీ ప్రారంభించింది. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నుంచి రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే కొత్తగా కార్డు పొందిన వారితో పాటుగా.. పాత రేషన్‌కార్డు హోల్డర్లకు ఆధార్ కార్డుకు సంబంధించిన ఓ ఇష్యూ వల్ల సమస్య ఎదుర్కొంటున్నారు. దీంతో డీలర్లు వారికి బియ్యం ఇవ్వడం లేదు. ఇంతకు సమస్య ఏంటి అంటే..రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండేళ్ల నుంచి చెబుతూనే ఉన్నాయి. పైగా ఈకేవైసీ అప్‌డేట్ కోసం గడువు పెంచుతూపోతున్నాయి. అయినా సరే ఇంకా కొందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయలేదు. అలానే తాజాగా మంజూరు చేసిన కొత్త రేషన్‌కార్డుల్లో కొత్తగా సభ్యులను చేర్చారు. వీరికి కూడా సెప్టెంబర్ నెలకు సంబంధించిన రేషన్ కోటా విడుదల చేశారు. అయితే వీరంతా బియ్యం పొందాలంటే కచ్చితంగా ఈకేవైసీ చేయించాల్సిందే అంటున్నారు డీలర్లు. చాలా వరకు జిల్లాల్లో సుమారు 80 శాతం మందికి ఈకేవైసీ పూర్తి కాగా.. మరో 20 శాతం మంది మాత్రం ఇంకా పూర్తి చేయలేదు. దీంతో వారికి రేషన్ బంద్ చేస్తామని డీలర్లు చెబుతున్నారు.అయితే వీరిలో కొందరు ఈకేవైసీ చేయించుకున్నప్పటికీ.. వీరి వేలి ముద్రలు అప్‌డేట్ కావడం లేదు. దీని గురించి ఆరా తీయగా.. సదరు వ్యక్తుల ఆధార్ కార్డు అప్‌డేట్ కాలేదని.. అందుకే వారి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి కాలేదని తెలిసింది. చిన్నారులకు ఆధార్ కార్డు అప్‌డేట్ చేయకపోవడం వల్ల వారు ఈకేవైసీకి దూరం అయ్యి.. రేషన్ బియ్యం పొందలేని పరిస్థితి నెలకొంది. దీంతో వీరంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు.అయితే పలు జిల్లాల్లో ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని మండలాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. దీంతో వీరు ఇతర మండలాలకు వెళ్తున్నారు. దీంతో పలు ఆధార్ కేంద్రాల వద్ద జనాలు పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నారు. అధికారులు మరిన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది అంటున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఆలస్యం అయినా పర్లేదు కానీ.. ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకుంటే మంచిది అంటున్నారు. ఆధార్‌కు ఈ-పాస్ యంత్రాన్ని అనుసంధానం చేయడంతో.. తప్పుడు వ్యక్తులు బియ్యం తీసుకోవడానికి వీలుండదు. అందుకే కేవైసీ నిబంధన తప్పనిసరి చేశారు.

# కవితకు అండగా కేసీఆర్...

**హైదరాబాద్, సెప్టెంబర్13( వెలుతురు):**
ఆడబిడ్డ ఏడిస్తే ఇంటికి మంచిది కాదు అంటారు. తెలంగాణ సమాజం ఈ సామెతను బలంగా నమ్ముతుంది. ఆడబిడ్డను సాక్షాత్తు ఇంటి దేవతగా కొలుస్తూ ఉంటుంది. ప్రతి పండుగకు చీరె సారే పెడుతూ గౌరవించుకుంటుంది. దీనికి ఏ కుటుంబం కూడా మినహాయింపు కాదు. తెలంగాణ అంటేనే ఒక బలమైన అస్తిత్వానికి ప్రతీక. అందువల్లే ఇక్కడ చాలా దృఢమైన ఉద్యమాలు పుట్టాయి. ఆ ఉద్యమాలలో ఆడవారి పాత్రను బలంగా నిలుపుకున్నాయి. సమ్మక్క సారలమ్మ.. రుద్రమదేవి.. చాకలి ఐలమ్మ.. ఇలా చెప్పుకుంటూ పోతే వీరవనితలు.. ధీర వనితలు చాలామంది ఉన్నారు. వారందరూ ఇప్పటికీ కూడా ప్రజల మదిలో మెదులుతున్నారు. తెలంగాణ సమాజం తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ వనితలను మననం చేసుకుంటూ ముందుకు సాగింది. తమ స్వీయ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ అడుగులు వేసింది. అలా అడుగులు వేసిన వారిలో కల్వకుంట్ల కవిత కూడా ఒకరు.తెలంగాణ ఉద్యమ సమయంలో.. తెలంగాణకు అస్తిత్వం అయిన బతుకమ్మను నెత్తిన పెట్టుకుని ఆమె చేసిన సాంస్కృతిక ఉద్యమం మామూలుది కాదు. తెలంగాణ ఆడబిడ్డల్ని ఉద్యమంలో మమేకం చేయడానికి ఆమె ఎత్తుకున్న బతుకమ్మ ఎంతో మందిని కదిలించింది. కదిలి వచ్చేలా



చేసింది. తెలంగాణ సాంస్కృతి.. తెలంగాణ సంప్రదాయం అంటేనే బూతు లాగా ధ్వనించిన ఒక సందర్భంలో.. బతుకమ్మ ద్వారా వాటన్నింటిని పటాపంచలు చేసింది కవిత. అందువల్లే ఆమె తెలంగాణ బతుకమ్మగా పేరుపొందింది. ఎంగిలి పూల నుంచి మొదలుపెడితే సద్దుల బతుకమ్మ వరకు ఆమె అడుగు పెట్టని ఊరంటూ లేదు. గౌరమ్మను నిలుపుకోవడం.. తంగేడు పూలతో బతుకమ్మను పేర్చడం.. పాటలు పాడి చెరువులో నిమజ్జనం చేయడం.. ఇదే క్రతువుగా సాగిపోయింది కవిత. అటువంటి బతుకమ్మకు నేడు కష్టం వచ్చింది. పుట్టిన ఇంటి నుంచి ఇబ్బందికరమైన వాతావరణం ఎదురైంది. పండగపూట ఏ ఆడబిడ్డకు ఇటువంటి కష్టం రావద్దు. ఇటువంటి ఇబ్బంది అసలు రావద్దు. పున్నమి 15 రోజుల్లో వెలుగు వెలిగే చంద్రుడు కూడా.. అమావాస్య రోజులలో మసకబారతాడు. అలాగని ఎప్పటికీ చీకట్లో ఉండిపోడు. ఇప్పుడు కవిత పరిస్థితి కూడా అలాంటిదే. తాత్కాలికంగా ఆమె ప్రభ కొంతమేర ఇబ్బందికి గురైనప్పటికీ.. ఆ తర్వాతి రోజుల్లో దీపశిఖలాగా వెలుగుతూనే ఉంటుంది. కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్మే ఆమె.. ఎట్టి పరిస్థితుల్లోనూ తన ప్రభను కోల్పోరు.పుట్టినింటి నుంచి కాస్త ఇబ్బంది ఎదురవుతున్నప్పటికీ.. మేమున్నామంటూ పుట్టిన గడ్డవాళ్ళు కవిత దగ్గరికి వచ్చారు. కెసిఆర్ స్వగ్రామం చింతమడక గ్రామస్తులు తెలంగాణ బతుకమ్మ దగ్గరికి స్వయంగా వచ్చి ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో భాగస్వామి కావాలని స్వాగతం పలికారు. చీర, సారె, పసుపు కుంకుమలతో సాదర ఆహ్వానం పలికారు. ఒక ఆడబిడ్డకు ఇంతకంటే కావలసిందేముంది. పండగ పూట ఇంతకంటే ఘనమైన ఆతిథ్యం ఇంకొకటి ఏమంటుంది. ఇది తెలంగాణ బతుకమ్మకు దక్కిన నిండైన గౌరవం. కెసిఆర్ కుమార్తెకు కెసిఆర్ స్వగ్రామం నుంచి లభించిన గొప్పదైన సత్కారం. ఇప్పుడు కవిత మనసు చాలా తేలికైంది. గుండెలో భారం తగ్గిపోయింది. ఎందుకంటే తెలంగాణ బతుకమ్మ దగ్గరికి బతుకమ్మ వడివడిగా అడుగులు వేసుకుంటూ వచ్చింది కాబట్టి..

# వెలుతురు




# మిరాయ్ విజయంతో మనోజ్ ఆనందం

## తల్లి ఆశీర్వాదం తీసుకుని సెటబ్రేషన్స్

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మిరాయ్' సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను కుటుంబం, స్నేహితులతో కలిసి మనోజ్ పండగ చేసుకున్నారు. తన తల్లి పాదాలకు నమస్కారం చేసి ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని.. అందరికంటే గర్వంగా ఫీలయ్యారని మనోజ్ వీడియో షేర్ చేశారు. తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు చెప్పారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వప్రసాద్ దీన్ని నిర్మించారు. 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ప్రతి ఇంట్లో నుంచి మనోజ్ గెలవాలి అని కోరుకున్న వారందరికీ పేరుపేరునా పాదాభివందనం. నామీద నమ్మకం పెట్టుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు. ఇకపై వరుస సినిమాలు చేస్తూ మీ అందరినీ అలరిస్తాను అని మనోజ్ తెలిపారు. ఇక మిరాయ్‌లో మహావీర్ లామా పాత్రలో మనోజ్ అందరినీ ఆకట్టుకుంటున్నారు.






## మిరాయ్ తొలిరోజు

# 27 కోట్లు వసూలు

## చిత్ర విజయంతో...హీరో తేజ సజ్జా ఆనందం



యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.27.20 కోట్లు– వసూలుచేసినట్లు– తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ.7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు– నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు. 'హను–మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.

# హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు

## హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీ–వల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'(ఐఎఫ్ఎఫ్ఎం)లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.



# రాకింగ్ స్టార్ మంచు మనోజ్ అతిథిగా ఘనంగా మంచు లక్ష్మి "దక్ష" మూవీ రిలీజ్ ప్రెస్ మీట్, ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న సినిమా

మంచు లక్ష్మీ ప్రసన్న ప్రధాన పాత్రలో శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్ అండ్ మంచు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై రూపుదిద్దుకుంటున్న చిత్రం 'దక్ష – ది డెడ్‌లీ కాన్స్పిరసీ' (%ఋఌఎంష్టు – ంష్ట్రవ ణఋఌసశ్రీఎ జశీఅంజూఱఅతీఋఎం%). ఈ సినిమాలో డాక్టర్ మంచు మోహన్ బాబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. తండ్రీ కూతుళ్లు కలిసి మొదటి సారిగా ఈ చిత్రంలో నటించడం విశేషం. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంశీ కృష్ణ మల్లా అందించారు. ఈ నెల 19న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

నటుడు రంగస్థలం మహేశ్ మాట్లాడుతూ – "దక్ష" చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన మంచు లక్ష్మి గారికి థ్యాంక్స్. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. సోషల్ మీడియాలో ఒక పర్సన్ గురించి చూపించే విధానానికి మనం దగ్గరగా వెళ్లి ఆ వ్యక్తి గురించి తెలుసుకునేదానికి చాలా తేడా ఉంది. మంచు లక్ష్మి గారు చాలా స్వీట్ పర్సన్. ఆమెతో ఈ మూవీ చేశాక నాకు అర్థమైంది. ఈ సినిమా ఆమెకు మరింత మంచి పేరు తీసుకొస్తుందని నమ్ముతున్నా. అన్నారు.

నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ – "దక్ష" సినిమాలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలో జర్నలిస్ట్ గా కనిపిస్తాను. ఈ క్యారెక్టర్ చేసే అవకాశం ఇచ్చిన మంచు లక్ష్మి గారికి థ్యాంక్స్. "దక్ష" ఒక డిఫరెంట్ థ్రిల్లర్ మూవీగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు.

డైరెక్టర్ వంశీకృష్ణ మల్లా మాట్లాడుతూ – "దక్ష" ఒక డిఫరెంట్ థ్రిల్లర్ మూవీ. మీ అందరికీ నచ్చుతుంది. ప్రస్తుతం ఇలాంటి తరహా మూవీస్ నే ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేసే అవకాశం ఇచ్చినందుకు లక్ష్మి అక్కకు థ్యాంక్స్. ఈ సినిమాలో మోహన్ బాబు గారు సహా ఎంతోమంది పెద్దవాళ్లను డైరెక్ట్ చేశాను. వాళ్లు నటనపట్ల అంకితభావం ఉన్నవాళ్లు కాబట్టే అంత పై స్థాయికి వచ్చారు. ఈ నెల 19న మా "దక్ష" మూవీ చూసి సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా. నేను మనోజ్ అన్న ఫ్యాన్ ను. మిరాయ్ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యాక నాకు కన్నీళ్లు ఆగలేదు. విష్ణు అన్న కన్నప్ప, మనోజ్ అన్న మిరాయ్ సక్సెస్ అయినట్లే లక్ష్మి అక్క "దక్ష" సినిమా కూడా విజయం సాధించాలి. సంక్రాంతికి



వస్తున్నాం తర్వాత మిరాయ్ అంత స్థాయిలో వసూళ్లు చేస్తోందని మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. కన్నప్ప, మిరాయ్ లాగే మా సినిమాను కూడా వాళ్లే రిలీజ్ చేస్తున్నారు. మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ కు "దక్ష"తో హ్యాట్రిక్ దక్కాలి, మాకూ విజయం రావాలని కోరుకుంటున్నా. అన్నారు.

మంచు లక్ష్మి మాట్లాడుతూ – "దక్ష" కథను నా దగ్గరకు నాన్న గారు తీసుకొచ్చారు. ఆయనే ఈ కథను తీసుకొచ్చారా అనేది మొదట్లో నమ్మలేకపోయాను. ప్రతి చిత్రంతో మనకొక సొంత టీమ్ తయారవుతుంది. మహేశ్, జెమినీ సురేష్ వంటి కో ఆర్టిస్టులతో మాకొక కొత్త టీమ్ ఫార్మ్ అయ్యింది. "దక్ష" సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరూ ఇది తమ సినిమా అనుకునే నటించారు. మహేశ్ అయితే ప్రమోషన్స్ గురించి ఎలా చేయాలో చెప్పేవాడు. ఈ చిత్రంలో నాన్న గారి ఇమేజ్ కు తగినట్లు పర్ఫెక్ట్ క్యారెక్టర్ ఉంది. అందుకే ఆయనను అడిగాం. సముద్రఖని, సిద్దిక్, విశ్వంత్, చిత్రా శుక్లా..ఇలా పాన్ ఇండియా వైజ్ చూస్తే ప్రతి భాష నుంచి పేరున్న ఆర్టిస్టులు మా చిత్రంలో నటించారు. నాన్న గారి తర్వాత నన్ను అంత బాగా చూసుకునేది మనోజ్. అతను సినిమా చేయనప్పుడు ఇలాంటి మంచి ఆర్టిస్ట్ స్క్రీన్ మీద మళ్లీ ఎప్పుడు కనిపిస్తాడు అని ఒంటరిగా బాధపడ్డాను. మనోజ్ హీరోగానే కాదు విలన్ గానూ మెప్పించగలడు, కామెడీ చేయగలడు. వర్సటైల్ యాక్టర్ గా ప్రూవ్ చేసుకున్నాడు. "దక్ష" సినిమాకు మనోజ్ ఇచ్చిన సజెషన్స్ ను తీసుకున్నాను. ఎందుకంటే మనోజ్ కు ఫిలిం మేకింగ్ మీద, ప్రతి క్రాఫ్ట్ మీద పట్టుంది. నాన్న గారితో అమితాబ్ పీకూ లాంటి మూవీ చేయాలని ఉంది. నటిగా నా ప్రయాణాన్ని ఆపను. తమిళం, మలయాళంలో కూడా నటించాను. నా దగ్గరకు వచ్చే ప్రాజెక్ట్స్ ముందు నటిగా వచ్చి, ఆ తర్వాత ప్రొడ్యూస్ చేయమని అడుగుతున్నారు. ప్రొడక్షన్ అంత ఈజీ కాదు. మా "దక్ష" చిత్రాన్ని నైజాంలో మైత్రీ మూవీ వాళ్లు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. కన్నప్ప, మిరాయ్ తర్వాత వాళ్లకు మా సినిమా హ్యాట్రిక్ అవ్వాలి. అన్నారు.

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ – నా మిరాయ్ మూవీని సక్సెస్ చేసినందుకు ప్రేక్షకులకు థ్యాంక్స్. నెక్ట్స్ వీక్ అక్క, నాన్న కలిసి నటించిన "దక్ష" సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాను కూడా మీరు పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. ఈ సినిమా కోసం అక్క చాలా కష్టపడింది. "దక్ష" టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ చెబుతున్నా. ప్రస్తుతం ప్రేక్షకులతో థియేటర్స్ కళకళలాడుతున్నాయి. లిటిల్ హార్ట్స్ హిట్ అయ్యింది, బెల్లంకొండ సాయి కిష్కిందపురి మంచి విజయాన్ని అందుకుంది. అలాగే మా మిరాయ్ ని ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ఒకే రోజు రెండు చిత్రాలు రిలీజై మంచి విజయం సాధించాయి. అందుకు బెల్లంకొండ సాయి బ్రదర్ కు కంగ్రాట్స్ చెబుతున్నా. నెక్ట్స్ "దక్ష" రాబోతోంది, ఆ తర్వాత ఓజీ వస్తోంది. ఈ నెల మూవీ లవర్స్ కు ఫీస్ట్ లా ఉంటుంది. అన్ని సినిమాలు బాగుంటేనే ఇండస్ట్రీ బాగుంటుంది. మన తెలుగు సినిమా అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందాలని కోరుకుంటున్నా. అన్నారు. నటీనటులు – మంచు మోహన్ బాబు, మంచు లక్ష్మి, సముద్రఖని, సిద్దిక్, విశ్వంత్, చిత్రా శుక్లా, రంగస్థలం మహేశ్, జెమినీ సురేష్, తదితరులు

టెక్నికల్ టీమ్

----------

**సంగీతం: అచు రాజమణి**
**ఛాయాగ్రహణం: గోకుల్ భారతి**
**నృత్య దర్శకురాలు: బృంద**
**పీఆర్ఓ – వీరబాబు**
**స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వంశీ కృష్ణ మల్లా**

# "లిటిల్ హార్ట్స్" మూవీకి సపోర్ట్ చేస్తూ కంటెంట్ ఉన్న చిన్న సినిమాకు ప్రోత్సాహం అందిస్తున్న స్టార్స్

ఇటీవల ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది "లిటిల్ హార్ట్స్". చిన్న చిత్రంగా రిలీజై పెద్ద విజయాన్ని అందుకుంది. మౌళి తనూజ్, శివానీ నాగరం జంటగా నటించిన "లిటిల్ హార్ట్స్" సినిమాకు ప్రేక్షకుల ఆదరణతో పాటు స్టార్స్ సపోర్ట్ చేస్తున్నారు. ప్రొడ్యూసర్స్, డైరెక్టర్స్, హీరోస్, హీరోయిన్స్..ఇలా అన్ని క్రాఫ్ట్స్ నుంచి స్టార్స్ "లిటిల్ హార్ట్స్" సినిమాను ప్రశంసిస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ మహారాజా రవితేజ, విజయ్ దేవరకొండ,నాని నాగచైతన్య, వంటి స్టార్స్ సహా పలువురు పేరున్న దర్శక నిర్మాతల ప్రోత్సాహం వల్లే ఈ సినిమా మరింతగా ప్రేక్షకులకు చేరువవుతోంది. థియేటర్స్ లో స్టడీగా కలెక్షన్స్ సాధిస్తోంది. చిన్న చిత్రానికి స్టార్స్ సపోర్ట్ గా రావడం టాలీవుడ్ లో మంచి పరిణామంగా చెప్పుకోవచ్చు. ఈ సంప్రదాయం ఇలాగే కొనసాగితే కంటెంట్ ఉన్న మరిన్ని మంచి చిత్రాలు విజయాన్ని అందుకుంటాయి. "లిటిల్ హార్ట్స్" చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. ఆదిత్య హాసన్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను అద్భుతంగా ప్రమోట్ చేసి నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ బన్నీ వాస్ తన బీవీ వర్క్స్, వంశీ నందిపాటి తన వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై వరల్డ్ వైడ్ గ్రాండ్ గా థియేట్రికల్ గా రిలీజ్ చేశారు.



## మావయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

**- ధృవీకరించిన డిజిపి జితేందర్**



**హైదరాబాద్,సెప్టెంబర్13( వెలుతురు):**
మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు- సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు- మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ- సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

## కారు దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

**- ఏడుగురు నిందితుల అరెస్ట్**

**- కారు డ్రైవర్ మధు సూత్రధారిగా గుర్తింపు**



**హైదరాబాద్,సెప్టెంబర్13( వెలుతురు):**
శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారి దోపిడీని పోలీసులు ఛేదించారు. కారులో వెళుతున్న వ్యాపారిని అడ్డగించి దోచుకున్న కేసులో పోలీసులు వెంటనే దుండుగులను పట్టుకోగలిగారు. దాడికి పాల్పడిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి డ్రైవర్ మధు అని గుర్తించారు. వికారాబాద్ వెళ్లి నగదు తీసుకొస్తున్న విషయాన్ని మధు తన గ్యాంగ్‌కు చెప్పాడు. అనంతరం మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి దుండగులు నగదు బ్యాగుతో పరారయ్యారని పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ వికారాబాద్‌లో తనకు రావాల్సిన రూ.40 లక్షల కోసం డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం పంపారు. వారిద్దరూ డబ్బు తీసుకొని కారులో తిరుగు ప్రయాణమయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే ఓ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఆ తర్వాత నిందితులు.. తుపాకీ, కత్తితో బెదిరించి డబ్బులు దోచుకెళ్లారు. అయితే కొద్దిదూరం వెళ్లాక నిందితుల కారు బోల్తాపడటంతో రూ.8.5 లక్షలు వదిలేసి మిగిలిన డబ్బుతో పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి పట్టుకున్నారు.

## కొండాసురేఖ-నాయిని మధ్య మళ్లీ విభేదాలు

**- ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు**





**వరంగల్,సెప్టెంబర్13( వెలుతురు):**
వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి. భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ- విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వకుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడుతున్నారు. కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.

# విశాఖ స్టీల్‌పై లెఫ్ట్ పార్టీల దుష్ప్రచారం

**- మూడు రాజధానుల పేరుతో జగన్ నాటకాలు**

**- కూటమి ద్వారా ఎపిలో అభివృద్ధి పరుగులు**

**- నేడు విశాకలో సారథ్య సమావేశానికి నడ్డా రాక**

**- బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ వెల్లడి**

**విశాఖపట్నం,సెప్టెంబర్13( వెలుతురు):**
గత జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడిందని,దీనిని ప్రజలు అప్పుడే ఎలా మరచిపోతారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. శనివారం విశాఖపట్నంలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాధవ్ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివృద్ధి చెందుతోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. విశ్శాఖ ప్లాంట్‌కు ఎలాంటి ధోకా లేదన్నారు. అమ్మడం అన్న పరిస్థితి లేకుండా ఆర్థిక సాయంతో కేంద్రం ఆదుకుందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనూ జరుగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం




చేయాలని మొదట కోరింది బీజేపీనే. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఏదో జరిగిపోతోందని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో జరుగుతున్న మంచిని ఎందుకు బయటకు చెప్పడం లేదని పీవీఎన్ మాధవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. విశాఖలో సారథ్యం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని... ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. విశాఖలోని రైల్వే మైదాన వేదికలో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. సారథ్యం యాత్ర బహిరంగ సభలో బీజేపీలోని ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామని గుర్తుచేశారు. సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలోని ప్రతి కార్యకర్త పని చేయాలనే విధంగా సారథ్యం యాత్ర చేపట్టామని వెల్లడించారు. సారథ్యం యాత్రలో వైతాలికులను గుర్తించి వారిని స్మరించుకున్నామని తెలిపారు. సారథ్యం యాత్రలో చాయ్ పై చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయి. అక్టోబర్ 2తేదీన ఏపీవ్యాప్తంగా ఖాదీ సంతలను నిర్వహిస్తాం. నెక్స్ట్ జనరేషన్ జీఎస్‌టీ సాహసోపేతమైన నిర్ణయం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అనేక రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటిస్తారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతమైంది. విశాఖలో 'సారథ్యం' బహిరంగ సభను ఆదివారం నిర్వహించనున్నట్లు మాధవ్ తెలిపారు. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో పాటు-.. రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు. విశాఖలోని రైల్వే మైదానం వేదిక ఈ సభ జరగనుంది. 'సారథ్యం' బహిరంగ సభలో విశాఖలోని పార్టీ ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నట్లు- మాధవ్ తెలిపారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చింది. ఈ యాత్రలో చాయ్‌పే చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని మాధవ్ పేర్కొన్నారు.

## ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేం

**- జగన్‌కు దమ్ముంటే మెడికల్ టెండర్లలో పాల్గొనాలి**

**- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్**

**గుంటూరు,సెప్టెంబర్13( వెలుతురు):**
ప్రజలను జగన్ ఎప్పుడో ఒకసారి మోసం చేయొచ్చు.. కానీ ప్రతిసారి మోసం చేయలేరని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. గుంటూరు, రాజధాని ప్రజలు బాగా తెలివిగల వారని పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు. ఐదేళ్ల పాలనో ప్రజలనో మభ్య పెట్టారని, రాష్ట్రాన్ని దోచుకున్నారని అన్నారు. ఇంవతకన్నా దారుణం ఉంటుందా అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్ విసిరారు. జగన్‌కు చేతనైతే మెడికల్ కళాశాలల్లో టెండర్లు పాడుకొని.. అభివృద్ధి చేయాలని ఛాలెంజ్ విసిరారు. శనివారం గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాలను పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నజీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు. ఎవరికీ అధికారం ఇవ్వాలో ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఎయిమ్స్‌కు నీళ్లు, రోడ్లు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ మహిళా కళాశాలను కూడా కాపాడలేని అసమర్థత



జగన్ ప్రభుత్వానిదని విమర్శించారు. జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం చూస్తే నవ్వు వస్తోందని ఎద్దేవా చేశారు. టీ-డీపీ హయాంలోనే మెడికల్ కళాశాలకు అనుమతి తీసుకున్నామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు జగన్ ఏదో తానే కష్టపడి తెచ్చినట్లు- మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సె-టైర్లు గుప్పించారు.

## అమరావతిపై నాలుక మడత మాటలు

**ఆనాడు మూడుముక్కలాట ఆడింది వారే**

**ఇప్పుడు మాట మార్చిమాట్లాడిందీ వారే**

**వైకాపా తీరు మారకుంటే 11 సీట్లు కూడా రావు**

**డయేరియా మరణాల వార్తలు అబద్ధం**

**మీడియా సమావేశంలో మంత్రి నారాయణ**

**విజయవాడ,సెప్టెంబర్13( వెలుతురు):**
వైకాపా అధ్యక్షుడు జగన్‌కు రాజధానిపై స్పష్టత లేదని మంత్రి నారాయణ విమర్శించారు. గతంలో మూడురాజధానులని ప్చారం చేసిన విషయం మరచిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. ఆనాడు వైకాపా బాధ్యతతాయుతంగా పనిచేసివుంటే ఇవాళ రాజధాని పూర్తి అయివుండేదన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. రాజధానికి 30వేల ఎకరాలు కావాలని అసెంబ్లీలో జగనే చెప్పారు. ఆ తర్వాత పొలిటికల్ గేమ్‌తో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్‌లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టవిటీ-, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. మళ్లీ ప్రభుత్వం రాగానే మాట మార్చారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని.. మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదన్నారు. రాజధానిని అభాసుపాలు చేసిన ఘనత జగన్‌దని అన్నారు. ఇలా చేస్తే భవిష్యత్‌లో ప్రజలు ఆ 11 సీట్లు- కూడా ఇవ్వరు. గదిలో కూర్చొని నలుగురైదుగురు ఇచ్చే సలహాలు పాటించకూడదు. సజ్జల ఆ పార్టీలో సీనియర్‌నేత.. ఆయన చెబితే వైకాపా చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని మంత్రి నారాయణ వివరించారు. విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా



మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఆర్ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు- చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. నూతన ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఈ సాయంత్రం లేదా రేపు ఉదయానికి నీటి పరీక్షల నివేదికలు వస్తాయన్నారు. రిపోర్టులు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డయేరియాకు కారణం తాగునీరా లేదా ఫుడ్ పాయిజన్ అన్నది స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు- తెలిపారు. ఇప్పటివరకు 150 మంది చికిత్స తీసుకుని ఇంటికెళ్లారని వివరించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ప్రజలెవరూ వదంతులు నమ్మవద్దని సూచించారు.

## బి ఫార్మసి విద్యార్థి మైథిలిప్రియ దారుణ హత్య

**- రూమ్‌కు పిలిచి కత్తితో పొడిచిన స్నేహితుడు నిఖిల్**



**నెల్లూరు,సెప్టెంబరు13 ( వెలుతురు):**
నెల్లూరులో అమానుష ఘటన చోటుచేసుకుంది. కరెంట్ ఆఫీసు సెంటర్ వద్ద బీఫార్మసీ విద్యార్థిని మైధిలి ప్రియ దారుణ హత్యకు గురైంది. ఇటీవల బీఫార్మసీ ఫైనల్ ఇయర్ పూర్తిచేసింది మైధిలిప్రియ. ఆమెతో మాట్లాడాలని స్నేహితుడు నిఖిల్ రూమ్‌కి పిలిచి, కత్తితో పొడిచి చంపేశాడు. అయితే, మైధిలిప్రియ ప్రేమకు నిరాకరించినందుకే నిందితుడు హతమార్చి ఉంటాడని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేశారు. యువతిని హత్యచేసిన అనంతరం పోలీసు స్టేషన్‌లో నిందితుడు నిఖిల్ లొంగిపోయాడు. మైధిలిప్రియ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కి తరలించారు. మైధిలిప్రియ మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిందితుడు నిఖిల్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, మృతురాలి కుటుంబసభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## వైసిపి సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి హఠాన్మరణం



**అనంతపురం,సెప్టెంబరు13 ( వెలుతురు):**
వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి(70) మృతి చెందారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తిలోని పొలంలో పనులు చేయిస్తుండగా ఈ సంఘటన చోటు- చేసుకుంది. ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో కింద పడిపోయారు. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయింది. భాస్కర్‌రెడ్డి సుదీర్ఘ కాలం కాంగ్రెస్ ఆత్మకూరు మండల ఎంపీపీగా పనిచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి సతీమణి తోపుదుర్తి కవిత జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. వైపీసీ ఆవిర్భావం తర్వాత తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి దంపతులు ఆ పార్టీలో చేరారు. భాస్కర్‌రెడ్డి మృతదేహాన్ని నగరంలోని రామచంద్రనగర్‌లోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. భాస్కర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ రంగయ్య, గంగుల భానుమతి, మధుసూదన్‌రెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్‌రెడ్డికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

**- కుంటలో పడి తల్లీ ముగ్గురు పిల్లల దుర్మరణం**

**కొమురంభీం,సెప్టెంబర్13( వెలుతురు):**
వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటిగుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35), మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరీ(9), అదే శశిక(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com